విశాలాంధ్ర

ప్రకాశం
బాపట్ల

ఆదివారం 09 జూన్ 2024 8 పేజీలు

అధికారుల్లో బదిలీల ఫీవర్

- పెద్ద ఎత్తున అధికారులు బదిలీకి రంగం సిద్ధం
- ఇప్పటికే రాష్ట్ర స్థాయిలో ఐఏఎస్, ఐపీఎస్ బదిలీలు
- జిల్లాలోను బదిలీలపై తీవ్ర చర్చ
- సీఎం ప్రమాణ స్వీకారం అనంతరం బదిలీలు జరిగే అవకాశం
- రాజకీయ నాయకుల ప్రసన్నం కోసం అధికారుల ప్రయత్నాలు

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం అధికారాన్ని కోల్పో యింది. ఈ నెల 12వ తేదీన టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ప్రభుత్వం ప్రమాణ స్వీకారం చేయనుంది. దీంతో ఇప్పటికే రాష్ట్ర స్థాయిలో ఐఏఎస్, ఐపీఎస్ బదిలీలు పెద్ద ఎత్తున జరుగుతున్నాయి. అదే వి ధంగా జిల్లా స్థాయిలోను భారీ సంఖ్యలో అధికారుల బదిలీలకు రంగం సిద్ధమవుతుంది. గడిచిన ఐదేళ్లలో ప్రభుత్వ పాలనలో అధికారులు టీడీపీ నాయకులపై వ్యవహ రించిన తీరు తెలుగుదేశం పార్టీ క్రింది స్థాయి కేడర్‌పై పెట్టిన అక్రమ కేసులు తదితర అంశాలన్నింటిపై ఇప్పటికే తెలుగుదేశం పార్టీ తరపున గెలుపొందిన ఎమ్మెల్యేలు ఒక అంచ నాకు వచ్చారు. గత ప్రభు త్వంలో టీడీపీ నాయకులను ఇబ్బంది పెట్టి న ప్రతి అధికారిని బదిలీ చేయాలన్న ఆలోచనలో కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలు ఉన్నట్లు సమాచారం. ఎవరెవరు బదిలీలు అన్నది ఇప్పటికే ఎమ్మెల్యేలు ఒక అంచనాకు వచ్చా రు. నేడు ఢిల్లీలో ఏన్డీఏ కూటమి ప్రధాని అభ్యర్థి నరేంద్రమోడి మూడోసారి ప్రమాణ స్వీకారం చేయనున్నారు. అదే విధంగా రాష్ట్రంలో ఈ నెల 12న నూతన సీఎంగా చంద్రబాబు నాయుడు ప్ర మాణ స్వీకారం చేస్తారు. అనంతరం రాష్ట్రంలో కొత్తపాలనకు స్వీకారం పలుకుతారు. అయితే ఇప్పటికే సీఎస్‌తో పాటు డీజీపీ తదితర ము ఖ్య శాఖల ఐపీఎస్, ఐఏఎస్‌లను సెలవు పట్టగా మరికొంతమందిని బదిలీలు చేశారు. అదే విధంగా జిల్లా స్థాయిలో కూడా కలెక్టర్, ఎస్పీ బదిలీలతో పాటు జిల్లా, మండల స్థాయి అధికారులు కూడా బదిలీలు జరిగే అవకాశం లేకపోలేదు. మరీ ముఖ్యంగా పోలీసుశాఖలో బదిలీలు జరిగే అవకాశం ఉంది. ఎస్ఐలు, సీఐలు, డీఎస్పీలు బదిలీలు అనివా ర్యంగా కన్పిస్తుంది. అయితే బదిలీ లను నిలుపుకునేందుకు అధికారులు కూడా కొత్తగా ఎన్నికైన రాజకీయ నాయకులను ప్రసన్నం చేసుకు నేందుకు వారి ఇళ్ల వద్దకు క్యూ కడుతున్నారు. నిన్న మొన్నటి వరకు తెలుగుదేశం పార్టీ అభ్యర్థులను కన్నెత్తి చూడని అధికారులు ఇప్పుడు వారిని ప్రసన్నం చేసుకునేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. అయి నప్పటికీ ఏ అధికారి తెలుగుదేశం పార్టీ నేతలను ఇబ్బంది పెట్టారనే దానిపై టీడీపీ ఎమ్మెల్యేలు ఒక అంచ నాలో ఉన్నారు. దీంతో అధికారుల బదిలీ అనేది అనివార్యంగా జరగ నుంది. ఈ నేపథ్యంలో అధికారుల్లో భయం, ఆందోళన లేకపోలేదు. కొన్ని శాఖల్లో అయితే అధికారులు ఏళ్ల తరబడి అదే సీట్లో కొనసాగు తున్నారు. దీంతో వారిని తప్పకుండా బదిలీ చేసే అవకాశం లేకపోలేదు. కొత్తగా ఎన్నికైన ప్రభుత్వం బాధ్యతలు స్వీకరించిన మరుక్షణమే జిల్లా స్థాయిలో భారీ ఎత్తున అధికారుల బదిలీలు జరగనున్నాయి.

నీతివంతమైన పాలన బాపట్లకు అందిస్తా

- ప్రతి పౌరుడు స్వేచ్ఛగా జీవించటమే తన లక్ష్యం
- పలు శాఖలను ప్రక్షాళన చేస్తా
- ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ

విశాలాంధ్ర - బాపట్ల : బాపట్లలో నీతివంతమైన పాలన అందించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ స్పష్టం చేశారు. పార్టీ కార్యాలయంలో శనివారం వేగేశన విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇనాళ్లు బాపట్లలో ప్రతి పౌరుడు స్వేచ్ఛగా పని చేసుకోలేక భయంతో బ్రతికే పరిస్థితి నుంచి ప్రతి ఒక్కరూ ఆనందంగా బ్రతికేలా తన వంతు కృషి చేస్తానన్నారు. గెలుపు దాహం ఆకలి తో గత 20 ఏళ్లుగా ఉన్న టీడీపీ శ్రేణులకు ఈ విజయం ఎంతో సంతోషా నిచ్చిందన్నారు. బాపట్లలో నా గెలుపు కోసం కృషి చేసిన సామన్య కార్యకర్త నుంచి బూత్,క్లస్టర్ ఇంచార్జీల వరకు ఎంతో శ్రమించి పనిచేశారన్నారు. ప్రతి ఒక్కరి సమిష్టి కృషితో విజయం సాధ్యమైందన్నారు. జనసేన, బీజేపీ, టీడీపీ కార్యకర్తలు నిజాయితీగా చిత్తశుద్ధితో కష్టపడి క్షేత్రస్థాయిలో పని చేయటంతో తనకు 27768 ఓట్లతో విజయం సాధించరన్నారు. మిగతా 2 లో ...

రామోజీరావు మృతి తెలుగు ప్రజలకు తీరని లోటు

విశాలాంధ్ర-ఒంగోలు : ప్రకాశం జిల్లా ఒంగోలు నగరంలోని టిడిపి కార్యాలయంలో ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్, గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్‌రెడ్డి, సంతనూతలపాడు శాసనసభ్యులు బి.ఎన్ విజయ్ కుమార్, వై పాలెం టీడీపీ ఇంచార్జి గూడూరి ఎరక్షన్ బాబు మరియు టిడిపి నాయకులు కార్యకర్తలు స్వర్గస్తులైన ఈనాడు సంస్థల అధినేత రామోజీరావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జనార్దన్ మాట్లాడుతూ పత్రిక, టీవీ, సినిమా రంగాల్లో తనదైన ముద్రవేసి తెలుగువారి ఖ్యాతిని ప్రపంచవ్యాప్తంగా ఇనుమ డింపచేసిన చెరుకూరి రామోజీరావు మృతి పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సామాన్య కుటుంబంలో జన్మించి క్రమశిక్షణతో అంచెలంచెలుగా ఎదిగిన రామోజీరావు జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శనీయమని కొనియా డారు. ఈనాడు గ్రూపు సంస్థల ద్వారా లక్షలాది మందికి ఉద్యోగాలు, ఉపాధి కల్పించారన్నారు. ఈనాడు పత్రిక స్థాపన ద్వారా మీడియా రంగంలో నూతన్య అధ్యాయానికి శ్రీకారం చుట్టారు. రామోజీరావు మృతి తెలుగు వారికి తీరని లోటని అన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.



మంత్రివర్గంలో చోటు ఎవరికో...?

- రేసులో జిల్లా నుంచి నలుగురు ఎమ్మెల్యేలు
- నక్కా ఆనందబాబుకు మంత్రిగా చేసిన అనుభవం
- వరుసగా ఐదోసారి గెలిసిన అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి
- పార్టీ జిల్లా అధ్యక్షుడిగా చేసి మూడోసారి గెలిచిన ఏలూరి సాంబశివరావు
- హ్యాట్రిక్ విజయంతో సమాజిక సమీకరణంలో అనగాని సత్యప్రసాద్

విశాలాంధ్ర బ్యూరో - బాపట్ల : సార్వత్రిక ఎన్నికల పోరు ముగిసింది. బాపట్ల జిల్లాలో ఆరు నియోజకవర్గాల నుంచి పోటీ చేసిన కూటమి అభ్యర్థులు గతంలో ఎన్నడూలేని విధంగా ఘన విజ యం సాధించారు. రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబుతో పాటు రాష్ట్ర కేబినేట్ కూర్పు జరగనున్న నేప థ్యంలో బాపట్ల జిల్లా నుంచి ఆ జాబితాలో ఎవరికి మంత్రి పదవి వరించెనో అని తీవ్ర చర్చ జరుగు తుంది. జిల్లాలో గెలిచిన ఇరువురు ఎమ్మెల్యేలు మినహా నలుగురు టీడీపీ సీనియర్ ఎమ్మెల్యేలు కావటంతో మంత్రిపదవిపై జిల్లాలో జోరుగా చర్చ సాగుతుంది.

బాపట్ల జిల్లాలోని వేమూరు, రేపల్లె, అద్దంకి, పర్చూరు బాపట్ల, వేమూరు నుంచి ఎన్డీఏ కూటమిలో భాగంగా టీడీపీ తరుపున పోటీ చేసిన అభ్యర్థులంతా భారీ మెజార్టీ లతో గెలుపొందారు. వేమూరు నుంచి పోటీ చేసిన మాజీ మంత్రి నక్కా ఆనందబాబు 22021 ఓట్లతో, రేపల్లె నుంచి అనగాని సత్యప్రసాద్ 39947 ఓట్లతో, అద్దంకి నుంచి గొట్టిపాటి రవికుమార్ 24890 ఓట్లతో, పర్చూరు నుంచి ఏలూరి సాంబశివరావు 24013 ఓట్లతో, బాపట్ల నుంచి వేగేశన నరేంద్రవర్మ 27768 ఓట్లతో, చీరాల నుంచి ఎంఎం కొండయ్య 20984 ఓట్లతో ఘన విజయం సాధించారు. వారిలో బాపట్ల నుంచి వేగేశన నరేంద్రవర్మ, చీరాల నుంచి పోటీ చేసిన ఎంఎం కొండయ్య బరిలో నిలిచిన తొలి ప్ర య్నతంలోనే విజయం సాధించారు. అద్దంకి నుంచి పోటీ చేసిన గొట్టిపాటి రవికుమార్ వరుసగా ఐదోసారి ఎమ్మెల్యేగా గెలుపొంది శాసనసభలోకి అడుగు పెట్టబోతు న్నారు. పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, రేపల్లె ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్‌లు వరుసగా మూడు సార్లు గెలుపొంది హ్యాట్రిక్ విజయాలను కైవసం చేసుకున్నారు. వేమూరు నుంచి పోటీ చేసిన నక్కా ఆనందబాబు మూడో సారి గెలపొందారు.

బాపట్ల,చీరాల మినహా మిగిలన నాలుగు నియోజకవర్గాల్లో గెలుపొందిన ఎమ్మెల్యేలు సీనియర్లు కావటంతో మంత్రివర్గంలో చోటు కోసం గంపెడంత ఆశల్లో పెట్టు కున్నారు. నక్కా ఆనందబాబు 2014 టీడీపీ ప్రభుత్వంలో సాంఘీక సంక్షేమ శాఖ మంత్రిగా పనిచేసిన అనుభవం ఉంది. అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ ఐదు సార్లు వరుసగా గెలుపొంది సీనియర్ శాసనసభ్యులుగా ఉన్నారు. మరోవైపు ఏలూరి సాంబశివరావు బాపట్ల టీడీపీ జిల్లా మిగతా 2 లో ...

నీతివంతమైన పాలన బాపట్లకు అందిస్తా

(మొదటిపేజీ తరువాయి)

ఈ నెల 12వ తేదీన టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్నారని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మూడోసారి ప్రమాణస్వీకారం చేసి చంద్రబాబు ప్రమాణ స్వీకరానికి రావటం సంతోషదాయకం అన్నారు. బాపట్లలో పారిశుద్యాన్ని మెరుగుపరిచి దోమల ఉత్పత్తిని తగ్గించేందుకు కృషిచేస్తానన్నారు.పారిశుద్ధ్య కార్మికుల సంఖ్యలను పెంచి పరిశుభ్ర బాపట్లగా చేస్తానన్నారు. రెవిన్యూ, పోలీస్ వ్యవస్థలను ప్రక్షాళన చేసి అధికారులు నిబద్ధతతో పని చేసేలా చూస్తానన్నారు. బాపట్ల పర్యాటక రంగాన్ని అన్నీ విధాలుగా అభివృద్ధి చేసి కొంత అధ్యాయానికి నాంది పలుకుతానన్నారు. వ్యాపారాలు స్వేచ్ఛగా వారి వ్యాపారాలు చేసుకోవాలని ఎవరు ఒత్తిడి చేసిన సహించనన్నారు. ప్రజలకు ఉద్యోగులు జవాబుదారీతనంతో పనిచేసేలా చూస్తానన్నారు. ఏ గ్రామంలో ఏ సమస్య ఉన్నా తనకు నేరుగా చెప్పాలని ప్రతి సమస్యకు పరిష్కారం చూపుకుని మోడల్ బాపట్లగా రాష్ట్రంలో తీర్చిదిద్దేందుకు అందరి సమిష్టిగా పనిచేద్దామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు సలగల రాజశేఖర్‌బా బు,జనసేన సమన్వయకర్త శ్రీమన్నారాయణ, పట్టణ అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు, పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి తానికొండ దయాబాబు, జనసేన మహిళా నాయకులు తులసీకుమారి తదితరులున్నారు. ఈనాడు సంస్థల గ్రూప్ అధినేత చెరుకూరి రామోజీరావు మృతికి ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ సంతాపం వ్యక్తం చేశారు. పార్టీ కార్యాలయంలో పార్టీ శ్రేణులతో కలిసి రామోజీరావు చిత్రపటానికి నివాళుర్పించి మౌనం పాటించారు. ఈ సందర్భంగా వేగేశన మాట్లాడుతూ మకుటం లేని మహరాజుగా రామోజీరావు పేరు గడించారన్నారు. సమాజానికి ఎనలేని కృషి చేసి తెలుగు వారి ఖ్యాతిని పలు రంగాల ద్వారా చాటి చెప్పిన గొప్ప వ్యక్తి అన్నారు. అన్నీ రంగాల్లో విజయం సాధించి ప్రతి ఒక్కరికి మార్గదర్శకులుగా నిలిచారన్నారు. ఆయన మృతి తెలుగు వారికి తీరని లోటన్నారు.

మంత్రివర్గంలో చోటు ఎవరికో...?

(మొదటిపేజీ తరువాయి)

అధ్యక్షుడుగా ఐదేళ్ల పాటు పనిచేశారు. సామాజిక సమీకరణాల నేపథ్యంలో బీసీ కోటాలో అనగాని సత్యప్రసాద్‌కు మంత్రి వర్గంలో ఉంటారనే చర్చ జరుగుతుంది. తొలి మంత్రివర్గ కూర్పులో ఎవరికి చోటు ఉంటుందో పార్టీ శ్రేణుల్లో సైతం తీవ్ర చర్చ జరుగుతుంది. నలుగురు ఎమ్మెల్యేలు తనకు మంత్రి పదవి వస్తుందనే ఆశలో ఉన్నారు. కొంతమంది ద్వితీయ శ్రేణి నాయకులు, కార్యకర్తలు తమ నాయకుడి మంత్రి పదవి రావాలని వారి ఇష్ట దైవాలకు మొక్కుకోవటం విశేషం. చంద్రబాబు మంత్రివర్గంలో జిల్లా నుంచి ఎవరు ఉంటారో మరి కొన్ని రోజుల్లో తేలనుంది.

రామోజీరావు మృతి బాధాకరం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : తెలుగు భాషకు ప్రపంచ గౌరవాన్ని తెచ్చిన మహోన్నత వ్యక్తి చెరుకూరి రామోజీరావు అని మాజీమంత్రి డొక్కా మాణిక్యవర ప్రసాద్ కొనియాడారు. ఈనాడు గ్రూపు సంస్థల అధినేత రామోజీరావు స్వర్గస్తులైన సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం డొక్కా మాణిక్యవర ప్రసాద్ మాట్లాడుతూ రామోజీరావు మరణం బాధాకరమని ఆవేదన వ్యక్తంచేశారు. తెలుగు భాషకు...తెలుగు వారి అభివృద్ధికి కృషి చేసిన మహోన్నతుడు అని అన్నారు. పత్రికా రంగంలోనే కాకుండా అనేక వ్యాపార రంగాలలో ఆయన వినూత్నమైన ఆలోచనలు చేసిన వ్యక్తి రామోజీ అని, భాష, సాహిత్యం పట్ల గౌరవం ఉన్న వ్యక్తి రామోజీరావు అని అన్నారు. పత్రికా రంగంలోనే కాకుండా రాజకీయ రంగంలో కూడా వినూత్నమైన ఆలోచనలు చేసిన వ్యక్తి అని పేర్కొన్నారు. నివాళులర్పించిన వారిలో వెంకట్, పినపాటి మోహనరావు, సంకూరి రాజారావు, వీరమణి, బిక్కు నాయక్, ప్రత్తిపాటి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

రామోజీరావుకు ఘన నివాళులు

విశాలాంధ్ర-ఒంగోలు : ఈనాడు సంస్థల అధినేత చెరుకూరి రామోజీరావు మరణం తీరని లోటని ఎస్సీ ఎస్టీ జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు గేరా అజయ్ బాబు అన్నారు. రామోజీరావు మృతికి సంతాపం తెలుపుతూ ఎస్సీ ఎస్టీ జర్నలిస్టు వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం నాడు ఒంగోలు కలెక్టరేట్ వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ ప్రపంచానికి తెలుగు అక్షరం పరిచయం చేసిన వ్యక్తి రామోజీరావు అని గుర్తు చేశారు. జర్నలిస్టు రంగంలో ఎంతో మందికి ఉపాధి కల్పించి మార్గదర్శి అయ్యారని అన్నారు. ఈ సందర్భంగా రామోజీరావు సమాజానికి చేసిన సేవలను గుర్తించి కేంద్ర ప్రభుత్వం భారతరత్న బిరుదును ఇవ్వాలని కోరారు. ఆయన అడుగుజాడల్లో నడుస్తూ ఆయన ఆశయాలను కొనసాగిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు గేరా అజయ్ బాబు, ఈనాడు సురేష్, గౌరవ అధ్యక్షులు అంగలకుర్తి ప్రసాద్, కార్యదర్శి ఒంగోలు వసంత్ కుమార్, కోశాధికారి వేసుపోగు కోటయ్య, కార్యాలయ కార్యదర్శి ఇమ్మానుయేలు (వెస్ప), మక్కెన రత్నం (బుజ్జి)సూర్య పత్రిక బ్రాంచ్ మేనేజర్ నాగేశ్వరరావు, ప్రజాశక్తి బ్యూరో బ్రహ్మం, ఐ 9 న్యూస్ కిరణ్ తదితరులు పాల్గొని రామోజీరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

పామూరులో... నిత్య కృషివలుడు, అలుపెరగని అక్షర యోధుడు, ఈనాడు, మార్గదర్శి, చిత్ర పరిశ్రమల అధినేత చెరుకూరి రామోజీరావు అకాల మరణం తెలుగు రాష్ట్రాలకు తీరని లోటు అని టిడిపి రాష్ట్ర కార్యదర్శి కోటపాటి జనార్దన్ రావు అన్నారు. శనివారం కుప్పం ఇంచార్జ్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, శాసనసభ్యులు గురజాల జగన్ మోహన్‌లతో కలసి రామోజీరావు పార్థివదేహానికి జనార్దన్ రావు నివాళులర్పించారు.

హనుమంతునిపాడులో... మండల తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో శనివారం ఈనాడు సంస్థల అధినేత కీర్తిశేషులు స్వర్గీయ చెరుకూరి రామోజీరావు అనారోగ్యంతో మృతి చెందడంతో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో రామోజీరావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సానికొమ్ము తిరుపతిరెడ్డి మాట్లాడుతూ ప్రపంచానికి తెలుగు అక్షరం పరిచయం చేసిన వ్యక్తి రామోజీరావు అని గుర్తు చేశారు. అలానే జర్నలిస్టు రంగంలో ఎంతో మందికి ఉపాధి కల్పించి మార్గదర్శి అయ్యారని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, తాతిరెడ్డి పిచ్చిరెడ్డి,మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి మురహరి నరసయ్య,హెచ్ఎం పాడు ఎంపీటీసీ ఉడుముల వెంకట సుబ్బారెడ్డి,ఉప సర్పంచ్ కత్తి కిషోర్,రెడ్డం తిరుపతిరెడ్డి,కందుల వెంకట సుబ్బారెడ్డి,గాయం రామిరెడ్డి, చీకటి వెంకటసుబ్బయ్య, బలసాని కోటయ్య,తాతపూడి బుజ్జి,కూరాకు బాల నారాయణ,తాతిరెడ్డి వీర నారాయణరెడ్డి, అన్ని గ్రామపార్టీ అధ్యక్షులు,బూత్ కన్వీనర్లు, యూనిట్ ఇన్చార్జి, నియోజకవర్గ,అనుబంధ సంఘాల అధ్యక్ష కార్యదర్శులు, టీడీపీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

సంతనూతలపాడులో... ఈనాడు గ్రూప్ సంస్థల చైర్మన్ చెరుకూరి రామోజీరావు అకాల మరణం పత్రికా రంగానికి తీరని లోటు అని టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు మద్దినేని హరిబాబు అన్నారు, స్థానిక టిడిపి కార్యాలయం నందు శనివారం తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనా నివాళులర్పించారు. సంతనూతలపాడు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మద్దినేని హరిబాబు తెలుగుదేశం పార్టీ నాయకులు బొమ్మజీ అనిల్ కుమార్ టిడిపి నాయకులు రవికుమార్ రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి వివరం గోవింద్ బాపట్ల పార్లమెంట్ టి ఎన్ టి యు సి ఆర్గనైజింగ్ సెక్రటరీ పావులూరి నారాయణ స్వామి చౌదరి బాపట్ల పార్లమెంట్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ రావులపల్లి సురేష్ సాదినేని శ్రీరామమూర్తి చెరుకూరి వెంకటసుబ్బయ్య వేమా అంకమ్మ శెట్టి మట్ట పోలిశెట్టి గ్రంధి బద్రీనాథ్ తన్నీరు సుబ్బారావు బియ్యపు రాందాసు నల్లూరి గోపి తదితరులు పాల్గొన్నారు.

పంట ఉత్పత్తులు చోరీ నిందితులను గుర్తించాలి

- ఏపీ రైతు సంఘం పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి రాము

విశాలాంధ్ర-శావల్యాపురం : రైతులు ఆరుగాలం శ్రమించి కష్టపడి పండిస్తున్న పంట ఉత్పత్తులను చోరీ చేస్తున్న నిందితుల్ని పోలీసులు వెంటనే గుర్తించి బాధితులకు న్యాయం చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉలవపూడి రాము డిమాండ్ చేశారు. మండలంలోని పొట్లూరు పంచాయతీ పరిధిలోని కృష్ణాపురానికి చెందిన గడిపూడి ప్రసాద్ పొలంలో గత గురువారం రాత్రి పొగాకు బేళ్ళు చోరీకి గురవ్వడంతో రైతు సంఘం నాయకులు శనివారం కృష్ణాపురానికి వెళ్ళి పంట పొలాన్ని పరిశీలించారు. రాము మాట్లాడుతూ రైతులు పొలాల్లో నిల్వ ఉంచిన పంట ఉత్పత్తులు, వ్యవసాయ పనిముట్లను గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలిస్తున్న ఘటనలు గత రెండేళ్ళుగా వినుకొండ ప్రాంతంలో పెరిగిపోయాయని, అసలే పంటలు సక్రమంగా పండక, పెట్టుబడులు పెరిగిపోయి రైతులు నానా ఇబ్బందులు పడుతుంటే పంట ఉత్పత్తులకు కూడా రక్షణ లేకపోతే రైతులు వ్యవసాయం ఎలా చేయాలని ప్రశ్నించారు. రైతులు పొలాల్లో సీసీ కెమేరాలు పెట్టుకోవలసిన దారుణ పరిస్థితి నెలకొందన్నారు. పల్నాడు జిల్లాలో ఇటీవల పిడుగుపాటుకు గురై అనేకమంది రైతులు ప్రాణాలను కోల్పోయారని, ప్రభుత్వం వారికి రూ. 5లక్షల చొప్పున ఎక్స్ గ్రేషియా ప్రకటించి వారి కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం శావల్యాపురంలో ఎస్ఐ సురేష్‌ను కలసి పొగాకు బేళ్ళు చోరీ చేసిన నిందితులను వెంటనే గుర్తించాలని కోరారు.

ఆయనతో పిన్నెబోయిన వెంకటేశ్వర్లు, గడిపూడి ప్రసాద్. రైతులు ఉన్నారు.

రామోజీరావుకు రాజధాని రైతులు ఘన నివాళులు

విశాలాంధ్ర-తుళ్లూరు : ఈనాడు గ్రూప్ సంస్థల అధిపతి రామోజీరావుకు శనివారం రాజధాని రైతులు నివాళు లర్పించారు. తుళ్లూరు మండలం వెలగపూడి గ్రామంలోని రాజధాని రైతుల శిబిరంలో రామోజీరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ సంవత్సరాలుగా రాజధాని రైతులు చేస్తున్న ఉద్యమానికి, నిరసన కార్యక్రమాలకు రామోజీరావు అందించిన మద్దతు మరువలేమన్నారు.

అక్షర యోధునికి అశ్రునివాళి

విశాలాంధ్ర-గుంటూరు : తెలుగు పత్రికా రంగంలో శిఖరాగ్రానికి చేరిన అక్షర యోధుడు రామోజీరావు మరణం తెలుగు జాతికే కాక యావత్ భారతానికే తీరని లోటని గుంటూరు జిల్లా రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి ఎస్ఎం సుభాని ఆవేదన వ్యక్తంచేశారు. పత్రికా రంగంలోనే కాకుండా సినిమా, టీవీ, స్టూడియో వంటి ప్రవేశించిన అన్ని రంగాలలో అనితర సాధ్యమైన విజయాలను అందుకొని భావితరాలకు మార్గదర్శిగా నిలిచారని, తెలుగు భాషకు, తెలుగు సాహిత్యానికి తన పత్రికల ద్వారా విశేషమైన కృషి చేసిన ఋషి రామోజీకి ఘనమైన నివాళులు అందిస్తున్నామన్నారు.

వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతుని ప్రార్థిస్తూ వారి కుటుంబానికి ప్రఘాడ సానుభూతి తెలియజేస్తున్నట్లు తెలిపారు.

జిల్లా రచయితల సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ వి. నాగ రాజ్యలక్ష్మి, బొమ్ము ఉమా మహేశ్వరరెడ్డి, కెజె.రమేష్, కోశాధికారి నానా, సభ్యులు డాక్టర్ పి.బలరాం, డాక్టర్ ఎం. లలిత కుమారి, షేక్.కాశింబి, తాటికోల పద్మావతి, యక్కంటి పద్మావతి, పి.దుర్గ, డాక్టర్ గోవిందు, కొణతం నాగేశ్వరరావు, బి. కుమార రాజు, పి. విజయలక్ష్మి, ఈపూరి వెంకట రెడ్డి, వేలాంగినిరాజు, గాదేపల్లి మల్లికార్జునుడు, పి.సుభాషిణి, డి.అనిల్ కుమార్, తపతి కిరణ్, అనేక మంది సాహితీ ప్రియులు తమ అశ్రునివాళులు అందచేశారు.

తాటిచెర్ల పంచాయతీలో వైసీపీ కంచుకోటను బద్దలుకొట్టిన టీడీపీ

- బోనేని ఆధ్వర్యంలో గ్రామస్తులు సంబరాలు

విశాలాంధ్ర-కొమరోలు : కొమరోలు మండలం తాటిచేర్ల పంచాయతీ వైసీపీకి కంచుకోటగా ఉంటూ అన్ని ఎన్నికల్లోనూ అఖండ మెజార్టీ ఇస్తూ రావడం ఆనవాయి తీగా కొనసాగింది. గత ఎన్నికల్లో వైసీపీకి మెజార్టీ లభించింది. దీంతో ఈ పంచాయతీ వైసీపీ కి కంచు కోటగా మారింది. అయితే 2024 అసెంబ్లీ ఎన్నికల్లో కొమరోలు మండల శాఖ టీడీపీ అధ్యక్షులు బోనేని వేంకటేశ్వర్లు యాదవ్ ఆధ్వర్యంలో ఆయన ఈ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకోని ఇంటింటి ప్రచారం నిర్వహించి టీడీపీ మెజారిటీ ఓట్లు వచ్చే విధంగా కృషి చేసారు. 244, 245 పోలింగ్ బూత్ లలో టీడీపీ కి 771 ఓట్లు రాగా వైసీపీకి 697 ఓట్లు మాత్రమే లభించాయి.దీంతో రెండు బూత్‌లలో కలిపి 74 ఓట్ల మెజారిటీ టీడీపీకి లభించినట్లయింది. టీడీపీ కార్యకర్తలు వారి నాయ కుడు బోనేని వేంకటేశ్వర్లు యాదవ్ ఆధ్వర్యంలో ఆనందో త్సాహాలతో సంబరాలు జరుపుకున్నారు.

నీట్‌లో 'వశిష్ట' ప్రభంజనం

విశాలాంధ్ర-ఒంగోలు : నీట్ 2024 పరీక్ష ఫలితాలలో స్థానిక మంగమూరు రోడ్డులోని శ్రీ వశిష్ట మెడికల్ అకాడమీ విద్యార్థులు అత్యుత్తమ మార్కులతో ఫ్రీ మెడికల్ సీట్లు లభించినట్లు అకాడమీ డైరెక్టర్ ఎన్ శ్రీకాంత్ పేర్కొన్నారు. అకాడమీ ఆవరణములో శని వారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ అకాడమీ నుండి మొత్తం 52 మంది విద్యార్థులు నీట్ పరీక్షలు రాయిగా వారిలో 21 మంది ఎంబిబిఎస్ సీట్లు, 14 మంది విద్యార్థులకు బిడిఎస్ సీట్లు, నలుగురు విద్యార్థులకు వెటర్నరీ సీట్లు లభించినట్లుతెలిపారు. 720 మార్కులు గాను పి రోహిత్ బాబు 611, ఎస్.కె ఖాజా ఆఫ్రిద్ 600,మార్కులు సా ధించగా, 500లకు పైగా మార్కులను 18 మంది విద్యా ర్థులు సాధించారని తెలిపారు. విద్యార్థులను అకాడమీ డైరెక్టర్ శ్రీకాంత్,ఏవో కె సురేష్ బాబు, ప్రిన్సిపల్ కృష్ణప్రియా తదితరులు అభినందించారు.

అక్షర యోధునికి జర్నలిస్టుల ఘన నివాళి

విశాలాంధ్ర-ఒంగోలు : శనివారం ఒంగోలు ఎంసీఏ భవన్ నందు ఈనాడు పత్రిక అధినేత రామోజీరావు సంతాప సభ జరిగింది. ఈ కార్యక్రమానికి ఎంసీఏ అధ్య క్షులు వి నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా ఏపీ ఈజేయూ రాష్ట్ర నాయకులు మేకపాటి మాల్యాద్రి పాల్గొన్నారు. కే మల్లేశ్వరి, కళాంజలి సుబ్బా రావు, బొడ్డు శ్రీనివాసరావు, ఎం రామకృష్ణ, ఎస్.కె కాలేశ షావలి, పి ఏడుకొండలు, ఎం సాంబశివరావు, పి ప్రతాప్ రెడ్డి, సిహెచ్ అశోక్, కోరుకొండ సుబ్బారావు, పి బాబు, జై మారుతి, అంగలకుర్తి ప్రసాద్, హుమయన్ భాష, బి.సంజీవరావు, కే హరి, బాబి, సాయిష్ రెడ్డి, ఆంజనే యులు, ఏపీఈజేయూ అధ్యక్షులు శేషు కుమార్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

రామోజీ మృతి పత్రికా రంగానికి తీరని లోటు

విశాలాంధ్ర-ఒంగోలు : తెలుగు మీడియా మొఘల్‌గా వినుతికెక్కిన ఈనాడు పత్రిక అధిపతి చెరుకూరి రామోజీరావు మృతి పత్రికా రంగానికి తీరని లోటని టీడీపీ ప్రకాశం జిల్లా అధ్యక్షులు జిల్లా ప్రజా పరిషత్ మాజీ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ సంతాపం వ్యక్త చేశారు. అటు పత్రికా, ఇటు ఎలక్ట్రానిక్ మీడియా రంగాలను వినూత్న రీతిలో తీర్చిదిద్దిన అక్షరయోధుడని రామోజీకి నూకసాని నివాళి అర్పించారు.రామోజీ నిష్క్రమణతో తెలుగు పత్రికా రంగం ఒక దిక్సూచిని కోల్పోయినట్లు అయిందని, వివిధ సంస్థల ఏర్పాటు ద్వారా అటు రాష్ట్రంలోనే కాక దేశంలో ఎంతోమందికి ఉపాధి కల్పించారని నూకసాని అన్నారు. తెలుగు పత్రికారంగానికి జవసత్వాలు చేకూర్చేలా వృత్తి విలువలు, ప్రమాణాలు, భాషా నైపుణ్యాల పెంపుదలకు నిరంతరం శ్రమిస్తూ, వేలాదిమంది పాత్రికేయులను పత్రికా లోకానికి అందించిన ఘనత రామోజీకే దక్కుతుందని నూకసాని పేర్కొన్నారు.రామోజీ ఫిలిం సిటీ ద్వారా ప్రపంచ వ్యాప్తంగా తెలుగు రాష్ట్రాల

పామూరులో.... ఉత్తమ విలువలతో ఎన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించిన రామోజీరావు కరువులు, వరదలు, సునామీ తదితర ప్రకృతి విప త్తులు సంభవించిన సమయంలో ఈనాడు సంస్థల తరపున ఆయన చేసిన సేవా కార్యక్రమాలు చరిత్రలో నిలిచిపోతాయి. 50 ఏళ్ల ప్రస్థానంతో ప్రతి తెలుగు కు టుంబానికి ఈనాడు పత్రికతో అను బంధం ఏర్పరచడంలో విజయ వంతమ య్యారు. రామోజీరావు ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు

మనోధైర్యం ప్రసా దించాలని కోరు కుంటూ టిడిపి రాష్ట్ర కార్యదర్శి కోట పాటి జనార్దన్ రావు నివాళులర్పించారు.

రామోజీరావుకి టీడీపీ శ్రేణులు నివాళులు

విశాలాంధ్ర-పామూరు : ఈనాడు, మార్గదర్శి సంస్థ, చిత్ర రంగ పరిశ్రమల అధినేత చెరుకూరి రామోజీరావు అనారో గ్యంతో శనివారం మృతి చెందారు. మండల టీడీపీ కార్యాలయంలో టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంక టేశ్వ ర్లు ఆధ్వర్యంలో రామోజీరావు చిత్ర పటా నికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. టిడిపి, జనసేన, బిజెపి శ్రేణులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ రామోజీని ఆదర్శంగా తీసుకోవాలి

విశాలాంధ్ర-పుల్లలచెరువు : కృషి, పట్టుదల, కార్యదీక్ష గల రామోజీ రావును ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని పుల్లల చెరువు గ్రామ సర్పంచ్ బడిపాటి. ఓబులేష్ అన్నారు.మండల కేంద్రమైన పుల్లల చెరువు లో ఈనాడు గ్రూపు సంస్థల అధినేత చెరుకూరి రామోజీ రావు సంతాపసభను ఎపియుడబ్ల్యుజె మండల శాఖ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. రామోజీ రావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఓబులేష్ ఏపిడబ్ల్యూఈజీ జిల్లా కార్యవర్గ సభ్యులు గురునాథం మాట్లాడుతూ,తెలుగు రాష్ట్రాల్లో పత్రిక,టివి,మార్గదర్శి చిట్ ఫండ్ లాంటి అనేక సంస్థలను ఏర్పాటుచేసి వేలాది మందికి జీవనోపాధి కల్పించిన మహోన్నత వ్యక్తి రామోజీ అన్నారు.ఫిల్మ్ సిటీలలో రామోజీ ఫిల్మ్ సిటీ దేశంలోనే పేరు పొందిందన్నారు.మయూరి సంస్థను స్థాపించి మంచి సినిమాలను,ఈ టివి ద్వారా ఎన్నో సీరియాల్ లను నిర్మించి ఎంతోమంది కొత్త నటులను పరిచయం చేసిన వ్యక్తి రామోజీ రావు అని ఆయన అన్నారు.కృషి పట్టుదల,కార్యదీక్ష గల వ్యక్తి,అని,ఎన్నో సమాజ సేవా కార్యక్రమాలలో తనవంతు పాత్ర పోషించాడని ఆయన

అన్నారు.సినీ ఇండస్ట్రీ,సామాజిక సేవలకు గుర్తింపుగా కేంద్రప్రభుత్వం పద్మభూషణ్ పురస్కారాన్ని అందించింద న్నారు.అలాంటి మహోన్నత వ్యక్తి రామోజీ రావు మృతి బాధా కరమన్నారు. ఆ మహనీయుని ఆత్మకు శాంతి కలగాలని ఆదేవుని ప్రార్థిస్తున్నా నని ఆయన తెలిపారు. ముందుగా రామోజీ మృతికి సంతాప సూచకంగా రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గజ్జల్లి.భాస్కరరావు,మెడికొండ. లక్ష్మీనారాయణ,జనసేన నాయకులు ఆకుల.చిన్న. వెంక టేశ్వర్లు,మండల విలేకరులు కె.కోటయ్య,జి.వి. గురు నాథం,ఎన్. వెంకోబరావు, కె.పురుషోత్తం, కె.కృష్ణయ్య, ఏసోబు, మరియదాస్, ఏ.చిన్న గురవయ్య పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య

- విజయలక్ష్మి

విశాలాంధ్ర-కనిగిరి : ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తు వారి బంగారు భవిష్యతు పునాదులు వేస్తున్నాయని, జిల్లా పరిషత్ బాలికల ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కలవ విజయలక్ష్మి పేర్కొన్నారు. శనివారం పాఠశాల ఉపాధ్యాయులతో కలిసి ఆమె పాఠశాల అను బంధ ప్రాంతంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు ప్రభుత్వం విద్యార్థులకు అమ్మఒడి పథకం ద్వారా ఏటా రూ.15 వేలు తల్లిదండ్రుల ఖాతాలకు జమ చేస్తుందని అన్నారు. అలాగే విద్యార్థులు అవసరమైన ఉచిత పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, యునిఫాం, బ్యాగులు, షు వంటి అన్ని రకాల ఏర్పాట్లు విద్యార్థుల కోసం చేస్తుందని అన్నారు. విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందిస్తు విద్యార్థుల భవిష్యత్ కు మెరుగైన పునాదులు వేయటంలో ప్రభుత్వ పాఠశాలల పాత్ర ఎనలేనిదని ఆమె అన్నారు. విద్యార్థులకు వారంతపు పరిక్షలు, యునిట్ టెస్టులు, ప్రాజెక్టు వర్క్‌లు, ప్రయోగశాల విద్యను అందిస్తు కార్పోరేట్ విద్యను ఉచితంగా అందిస్తున్న ప్రభుత్వ పాఠశాలలను విద్యార్థులు ఎక్కువగా ఆదరిస్తున్నారని ఆమె తెలిపారు. శనివారం పాఠశాల పరిధిలోని కాశిరెడ్డి కాలనీ, దేవాంగనగర్, టకారిపాలెం ప్రాంతంలో ఉపాధ్యాయినీ ఉ పాధ్యాయులతో కలిసి విద్యార్థులకు అవగాహన కల్పించి పాఠశాలలో చేరాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు టి రమణారెడ్డి, రంగారెడ్డి, సత్యగోపాల్, కాశీం, ఫిజికల్ డైరెక్టర్ పాశం సుశీల, రమాదేవి తదితరులు ఉన్నారు.

తెలుగు పత్రికారంగానికి దిశానిర్దేశం చేసిన రామోజీ

విశాలాంధ్ర-ఒంగోలు : తెలుగు పత్రికారంగానికి దిశానిర్దేశం చేసిన దార్శనికుడు చెరుకూరి రామోజీరావు అని ప్రకాశంజిల్లా రచయితల సంఘం అధ్యక్షులు పొన్నూరు వేంకట శ్రీనివాసులు అన్నారు. రామోజీరావు అకాలమరణానికి చింతిస్తూ ప్రకాశంజిల్లా రచయితల సంఘం కార్యాలయంలో సంతాప సభను ఏర్పాటు చేశారు. రామోజీరావు నిలువెత్తు చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. తెలుగుభాషాభివృద్ధికి ఈనాడు పత్రిక ద్వారా, తెలుగు వెలుగు, విపుల, చతుర మాసపత్రికల ద్వార విశేషమైన కృషిచేశారని పొన్నూరు వేంకట శ్రీనివాసులు అన్నారు. ముస్లిం రచయితల సంఘం అధ్యక్షుల షేక్ మహబూబ్ జాన్, కార్యదర్శి హుమయున్ బాషా, ఆనందమయి సంగీత సాహిత్య సేవా సమితి ప్రధాన కార్యదర్శి అన్ను విజయకుమారి, విశ్వకళాభారతి అధ్యక్షులు నాదెండ్ల జ్వాలా ఉమామహేశ్వరశర్మ, పద్యసార్వసత పరిషత్ ప్రధాన కార్యదర్శి పింగళి పూర్ణచంద్రరావు, ఎర్రన్న

సాహిత్యపరిషత్ అధ్యక్షుడు మైనంపాటి సాయికుమార్, లలిత కళ అకాడమి అధ్యక్షులు డాక్టర్ సంతవేలూరి కోటేశ్వరరావు, కనిగిరి సాహితీ సుధ ప్రధాన కార్యదర్శి పాలూరి శివప్రసాద్, ఆధ్యాత్మిక ఉపన్యాసకులు చిలకపాటి వెంకట రంగారావు, సాహితీవేత్తలు ఆదిమూలపు సుబ్బారావు, ఓరుగంటి ప్రసాద్, పొన్నలూరి జానకీరామ్, అడ్వకేట్ రవి, ధూళిపాళ్ల కృష్ణప్రసాద్, బెల్లం అనిల్‌బాబు, తదితరులు పాల్గొన్నారు.

రామోజీరావు సేవలు మరువలేనివి

విశాలాంధ్ర-వెలిగండ్ల : రామోజీరావు సినీ, పత్రికా రంగంలో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని ఏర్పాటు చేసుకున్నారని టిడిపి మండల అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. శనివారం మండలంలోని తెలుగుదేశం కార్యాలయంలో రామోజీరావు మృతి చెందడంతో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్రిక సినీ రంగాల్లో ఆంధ్ర తెలంగాణ రాష్ట్రాలలో ఆయనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారని ప్రజా సమస్యలను నిరంతరం ప్రభుత్వాలకి గుర్తు చేస్తూ ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా నిలిచారని ఆయన ఎన్నో అవంతరాలను ఎదుర్కొని తనకంటూ ఒక గుర్తింపును తెచ్చుకున్నారని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ చిలకల వెంకటేశ్వర్‌రెడ్డి, కొండు విజయ భాస్కర్ రెడ్డి, జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి యద్దనపూడి సాల్మన్

రాజ్, శ్రీను, చెంచి రెడ్డి, కారంపూడి వెంకటేశ్వర్లు, కొటికల కొండయ్య, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నకిలీ విత్తనాలపై ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలి

- యంపిజె రాష్ట్ర అధ్యక్షులు షేక్ అబ్దుల్ రజాక్ డిమాండ్

విశాలాంధ్ర-మార్కాపురం : నకిలీ విత్తనాల వ్యాపారంపై ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని యంపిజె రాష్ట్ర అధ్యక్షులు షేక్ అబ్దుల్ రజాక్ డిమాండ్ చేశారు. శనివారం స్థానిక కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో నకిలీ విత్తనాల వ్యాపారస్తులు రైతుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని మోసం చేయడం ఎక్కువగా తయారైందన్నారు. నకిలీ విత్తనాలు కొనుగోలు చేసి చేతికి పంట రాకపోగా, పెట్టిన పెట్టుబడులు రాకపోవడంతో రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నారు. ప్రస్తుతం నైరుతి రుతుపవనాల రాకతో ఖరీఫ్‌లో రైతులు పంటలు వేయడానికి సిద్ధమైతున్న తరుణంలో మార్కెట్‌లో నకిలీ విత్తనాలు రావడం ఎక్కువయ్యాయి. కొన్నింటిని అధికారులు పట్టుకుంటున్న, కొంతమంది వ్యాపారస్తులు రైతుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని నకిలీ విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు అమ్ముతున్నారు. దీంతో పంట చేతికి రాకపోవడంతో ఆర్థికంగా దివాళా తీసి రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. వ్యవసాయ అధికారులు ముందు జాగ్రత్తగా నకిలీ విత్తనాల వ్యాపారస్తులపై భరతం పట్టాలని యంపిజె రాష్ట్ర అధ్యక్షులు షేక్ అబ్దుల్ రజాక్ డిమాండ్ చేశారు. అలాగే నకిలీ విత్తనాల వల్ల ఆర్థికంగా నష్టపోయిన రైతులకు ప్రభుత్వమే జవాబుదారిగా ఉండి వారికి పూర్తి నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని, ఇలాంటి వ్యాపారస్తుల షాపుల పర్మిషన్ రద్దు చేసి వారిని కఠినంగా శిక్షించాలని యంపిజె కోరుతుంది.

రామోజీరావు మృతి దిగ్భ్రాంతికరం

- జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు రియాజ్

విశాలాంధ్ర-ఒంగోలు : రామోజీరావు అస్తమయం తీవ్ర దిగ్భ్రాంతి కలిగించిందని జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు..తాను నమ్మిన విలువలు, సిద్ధాంతాలకు కట్టుబడి ప్రజాపక్షం వహిస్తూ మీడియా ప్రపంచంలో రామోజీరావు సాగించిన ప్రయాణం అసామాన్యమైనది, ఆయన మరణం మీడియా రంగానికి తీరనిలోటు, రామోజీరావు ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు.మీడియాకు సామాజిక బాధ్యత ఉందని బలంగా చాటారు. రామోజీరావు కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

గిరిజన చిన్నారుల విద్యాభివృద్ధికి కృషి

విశాలాంధ్ర-సింగరాయకొండ : బద్దిపూడి గ్రామానికి చెందిన కంజుల శ్రీకాంత్‌రెడ్డి సతీమణి స్వప్నల మొదటి పెళ్లి రోజు సందర్భంగా శనివారం సింగరాయకొండ మండలం పాత సింగరాయకొండ పరిధిలోని తాతయ్య గిరిజన కాలనీ చిన్నారుల విద్యను ప్రోత్సహించుటకు వారికి అవసరమైన విద్యాసామాగ్రిని అందజేశారు. అనంతరం వృద్దులకు, గర్భవతులకు మరియు చిన్నారులకు భోజనం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ తమ పెళ్లిరోజు వేడుకలు పేదల మధ్య జరుపుకోవడం ఆనందంగా ఉందని అన్నారు. భవిష్యత్తులో పేద విద్యార్థులకు విద్యాపరమైన సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు. కార్యక్రమము నిర్వహించిన న్యాయ సేవా సహాయకులు మరియు ఫ్రెండ్స్ స్వచ్ఛంద సేవా సంస్థ డైరెక్టర్ పంతగాని వెంకటేశ్వర్లు ఈ సందర్భంగా తమకు సహకరించిన సింగరాయకొండ అప్డేట్స్ యువత రాకేష్‌కు మరియు దాతలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

భూసార పరీక్ష.. అన్నదాతకు రక్ష

విశాలాంధ్ర-ముండ్లమూరు : గత రబీలో వేసిన పంటలు దిగుబడులు రావడంతో పాటు మద్దతు ధర లభించడంతో ఈ ఏడాది ఖరీఫ్ వంట సాగుపై రైతులు ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. పంట సాగుకు రైతుల కు విత్తనాలు ప్రభుత్వం గ్రామస్థాయిలో రైతు భరోసా కేంద్రాల ద్వారా విత్తనాలు పంపిణీ చేశారు. రైతులు భూములను దుక్కులు దున్నుకుంటున్నారు. ఇదే పద్యంలో వ్యవసాయ శాఖ అధికారులు ఒక్కొక్క ఆర్బికేల పరిధిలో 30 చొప్పున గుర్తించేందుకు రైతు పొలాల్లో భూసార పరీక్షలు నిర్వహించడానికి ప్రణాళిక లు సిద్ధం చేస్తున్నారు. గత సంవత్సరం మండలంలో 382 మట్టి పరీక్షలు చేయగా, ఈ ఏడాది 510 మట్టి పరీక్షలు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారని మండల వ్యవసాయ అధికారి ఎండి ఫారుక్ తెలిపారు.

మండలం నుంచి 510 మట్టి పరీక్షలు :

ముండ్లమూరు మండలంలో ని ఉమామహేశ్వరపురం, పసుపుగల్లు, ఉల్లగల్లు, పూరి మెట్ల, భీమవరం. ఈదర, వేముల, రమణారెడ్డి పాలెం, మారెళ్ళ, జమ్ములమడక, తమ్మలూరు, నాయుడుపాలెం, ముండ్లమూరు, సింగనపాలెం, పోలవరం, శంకరాపురం, తదితర గ్రామాల్లో ఆర్బికేకు 30 మట్టి శాంపిల్ చొప్పున 510 మట్టి నమూనాల పరీక్షలు నిర్వహించనున్నారు. త్వరలో రైతుల పొలాల సర్వే నెంబర్లు గుర్తించి, ఆర్‌బికేల ద్వారా మట్టి నమూనాలు సేకరించేందుకు సిద్ధమవుతున్నారు. అందుకు అనుగుణంగా పంటలను సాగుకు ప్రోత్సహించనున్నారు. భూసారాన్ని పెంచి పంటకు మంచి పోషకాలు లభించేలా కృషి చేయా నున్నారు. మట్టి పరీక్షలతో పంటకు సరైన బలాన్ని అందించి మంచి దిగుబడులు సాధించే దిశగా రైతులను చైతన్యపరుస్తున్నారు. భూసార పరీక్షలు నిర్వహించడం ద్వారా పంటకు తెగుళ్ల వ్యాప్తి తగ్గి మంచి దిగుబడులు సాధించవచ్చు. అదేవిధంగా పంట మార్పిడి వల్ల కలిగే లాభాలను రైతులకు వివరిస్తామని వ్యవసాయ అధికారులు తెలుపుతున్నారు. పశువుల ఎరువులతో మరింత భూసారం(పశువుల ఎరువు ఉపయోగించడం ద్వారా భూమిలో మరింతగా భూసారం పెరిగి పంటలో ఆశాజనకంగా దిగుబడు లు సాధించవచ్చని వ్యవసాయ అధికారులు చెబుతున్నారు. గ్రామాల్లో పాడి పశువుల సంఖ్య అధికంగా పెరగడంతో రైతులు పశువుల ఎరువును విక్రయించకుండా పంటలు సాగు చేసే పొలాలకు ఉపయోగిస్తున్నారు.

ఎక్కువ శాతం మంది రైతులు సేంద్రియ వ్యవసాయ పద్ధతులను పాటిస్తూ పంటలసాగు చేస్తున్నారు. గ్రామాల్లో భూసార పరీక్షలు నిర్వహించి గ్రామస్థాయిలో ఎరువులు ,విత్తనాలు ,పురుగుమందులను, వ్యవసాయ శాఖ అధికారులు అందుబాటులో ఉంచే విధంగా చర్యలు చేపట్టాలని గ్రామాల లోని రైతులు కోరుతున్నారు. ఇప్పటికే రాయితీతో జిలుగులు 70 క్వింటాళ్లు, జనములు 45 క్వింటాళ్లు, పిల్లి పెసర పది క్వింటాళ్లు చొప్పున రైతులకు అందించడం జరిగిందని వ్యవసాయ అధికారి తెలిపారు.

ఘనంగా ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డికి సత్కారం

- ఎమ్మెల్యే 'ఉగ్ర'ను కలసిన చెరుకూరి సతీష్ కుమార్

- త్వరలో పెదఅలవలపాడులో భారీ ఆత్మీయ సమావేశం

విశాలాంధ్ర-పీసీపల్లి : కనిగిరి ఎన్డీఏ కూటమి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డిని పీసీపల్లి మండల వైఎస్ ఎంపీపీ చెరుకూరి ప్రసూన మురుగుమ్మి ఎంపీటీసీ సభ్యులు చెరుకూరి సతీష్ కుమార్ కుటుంబ సభ్యులు పోతవరం టిడిపి నాయకులు రావి రాజా శనివారం గుంటూరులోని ఉగ్ర నివాసంలో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ చెరుకూరి ప్రసూన మురుగుమ్మి ఎంపీటీసీ సభ్యులు చెరుకూరి సతీష్ కుమార్ రావి రాజా మాట్లాడుతూ కనిగిరి శాసనసభ్యులుగా ఎన్నికకావటానికి ముందు స్వపక్షంలో ఎన్నో అడ్డంకులను అవాంతరాలను ప్రతిబంధకాలను ఎదుర్కొని వాటన్నిటిని అధిగమించి తన చాణక్యనీతిని ఉపయోగించి సమస్యలను ఆయనే పరిష్కరించుకుంటూ విజయం సాధించటం అభినందనీయం అన్నారు. కనిగిరి నియోజకవర్గంలో గత పది సంవత్సరాలుగా ప్రజల మధ్యఉంటూ ప్రజా సమస్యలను తెలుసుకొని ఏ కష్టం వచ్చినా తానున్నానంటూ ప్రతి కుటుంబాన్ని ఆప్యాయంగా పలకరిస్తూ వారితో మమేకమవుతూ వారి కష్టసుఖాలను తెలుసుకొని ప్రజలకు అండగా నిలిచిన ఏకైక శాసనసభ్యులు ఉగ్ర నరసింహారెడ్డి అని కొనియాడారు. నియోజకవర్గంలో ప్రతి మండలంలో ప్రణాళికబద్ధంగా యుహాత్మకంగా ఎన్నికల ప్రచారాన్ని సంపూర్ణంగా నిర్వహించడంలో ఉగ్ర నరసింహారెడ్డి తిరుగులేని పాత్ర పోషించడం వల్లే నేడు విజయం సాధించడం జరిగిందని తెలిపారు. మొక్కవోనిదీక్షతో పట్టువదలని విక్రమార్కుడులా పట్టుదలతో తెలుగుదేశం పార్టీకి కనిగిరిలో పూర్వవైభవాన్ని తీసుకొచ్చారని తెలిపారు.

త్వరలో పెదఅలవలపాడులో భారీ ఆత్మీయ సమావేశం :

మరి కొద్ది రోజుల్లోనే పెదఅలవలపాడు గ్రామంలో భారీ ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేసు కుందామని ఎమ్మెల్యే ఉగ్ర తెలియజేసినట్లు సతీష్ కుమార్ తెలిపారు.

ఈ ఆత్మీయ సమావేశానికి ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరవుతారని తెలిపారు. ప్రజాసంక్షేమం కోసం కనిగిరి నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎంత దూరమైనా ప్రయాణం చేస్తానని శాంతిభద్రతల సమస్య తలెత్తకుండా ప్రజలందరి మెచ్చే విధంగా పాలన అందిస్తానని భరోసా కల్పించారన్నారు.

ఎమ్మెల్యే విజయ్ కుమార్‌కు సత్కారం

విశాలాంధ్ర-సంతనూతలపాడు : సంతనూతలపాడు నియోజకవర్గ టీడీపీ, జనసేన,బీజేపీ కూటమి శాసనసభ్యులు బిఎన్ విజయ్ కుమార్ ఇటీవల జరిగిన ఎన్నికలలో భారీ విజయం సాధించటం పట్ల శనివారం బిఎన్ విజయ్ కుమార్‌ని తన కార్యాలయం నందు సంతనూతలపాడు మండల టీడీపీ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి బొకే అందజేసి శాలువా కప్పి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కలిసిన వారిలో సంతనూతలపాడు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మద్దినేని హరిబాబు బాపట్ల పార్లమెంట్ టిఎన్‌టియుసి ఆర్గనైజింగ్ సెక్రటరీ పావులూరి నారాయణస్వామి చౌదరి మాజీ తెలుగు యువత అధ్యక్షులు చెరుకూరి హరికృష్ణ సంతనూతలపాడు మండల తెలుగు మహిళ అధ్యక్షురాలు నార్నే మాధవి లత మండల తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు చెరుకూరి శ్రీనివాసరావు బాపట్ల పార్లమెంట్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ రావులపల్లి సురేష్ బూత్ ఇన్‌ఛార్జి మట్ట పోలిశెట్టి బొడ్డు ఏడుకొండలు తదితరులు ఉన్నారు.

అక్షర యోధుడు రామోజీకి టీడీపీ శ్రేణులు ఘన నివాళి



విశాలాంధ్ర-కనిగిరి : ఈనాడు గ్రూపు సంస్థల చైర్మన్ చెరుకూరి రామోజీరావు మృతి పట్ల కనిగిరిలో అమరావతి గ్రౌండ్స్ ఆవరణలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. టీడీపీ నాయకులు తమ్మనేని శ్రీనివాసులురెడ్డి, షేక్ ఫిరోజ్, రాచమల్ల శ్రీనివాస్ రెడ్డి, గుడిపాటి ఖాదర్, తమ్మినేని వెంకటరెడ్డి, మాజీ ఎంపీపీ సంబుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పత్రిక, సినీ, టీవీ రంగాల్లో రామోజీరావు అందించిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ఒక సామాన్య కుటుంబంలో జన్మించి అసామాన్య విజయాలు సాధించారని టీడీపీ శ్రేణులు కొనియాడారు. ఈనాడు గ్రూపు సంస్థలు స్థాపించి వేల మందికి ఉపాధి కల్పించారని పేర్కొన్నారు. అక్షర యోధుడుగా పేరున్న రామోజీ తెలుగు రాష్ట్రాలకు దేశానికి అందించిన సేవలను గుర్తు చేసుకున్నారు. తెలుగు వారి జీవితాల్లో అత్యంత ప్రభావవంతమైన ముద్ర వేసిన రామోజీరావు తెలుగు ప్రజల ఆస్తి అని.. ఆయన మరణం రాష్ట్రానికే కాదు, దేశానికి కూడా తీరని లోటన్నారు. ఎన్నో సవాళ్ళను, సమస్యలను అధిగమించి ఎక్కడా తలవంచకుండా సంస్థలను నడిపిన తీరు ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయమన్నారు. మీడియా రంగంలో ఒక శిఖరం అని ఆయన ఇకలేరు అనే విషయాన్ని జీర్ణించుకోలేకపోతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో షేక్ అహ్మద్, హరి నారాయణ, గండికోట రమేష్, పెన్నా వెంకటేశ్వర్లు, సత్యం, కాటం అరుణ, షేక్ కరిముల్లీసా టీడీపీ శ్రేణులు పాల్గొన్నారు.

లోకేష్‌కు 'మామిడిపాక' అభినందనలు

విశాలాంధ్ర - పర్చూరు : టీడీపీ భారీ విజయం సాధించినందకు టీడీపీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్‌ను పర్చూరుకు చెందిన టీడీపీ రాష్ట్ర వాణిజ్య విభాగం ఉపాధ్యక్షులు మామిడిపాక హరిప్రసాద్. వాణిజ్య విభాగం రాష్ట్ర అధ్యక్షులు దూండీ రాకేష్ కలిసి మామిడిపాక శుభాకాంక్షలు తెలిపి అభినందించారు.

స్వామివారి ప్రత్యేక పూజలో 'తోట'

విశాలాంధ్ర - పర్చూరు : ప్రజా కూటమి అఖండ విజయం సాధించినందుకు స్థానిక శ్రీఆంజనేయస్వామి దేవస్థానంలో శనివారం చిలకలూరిపేట జనసేన నియోజకవర్గ సమన్వయకర్త తోట రాజారమేష్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ రాష్ట్రంలో ప్రభంజనం సృష్టించినందుకు, ప్రత్తిపాటి పుల్లారావు విజయం సాధించినందుకు పూజలు నిర్వహించామని తెలిపారు. తోటను జనసైనికులు సత్కరించారు. వీరి వెంట జనసేనపార్టీ నాయకులు కటారి సురేంద్ర, ఒగ్గిశెట్టి నరసింహం, హరిప్రసాద్, సాంబయ్య, శ్రీనివాసరావు, రంగిశెట్టి ఆంజనేయులు ఉన్నారు.

కనపర్తికి టీడీపీ నాయకుల సత్కారం

విశాలాంధ్ర - యద్దనపూడి : తెదేపా సీనియర్ నాయకులు కనపర్తి నాగేశ్వరరావును యద్దనపూడి గ్రామ టీడీపీ నాయకులు,కార్యకర్తలు శాలువా కప్పి కేక్ కట్ చేసి ఘనంగా సత్కరించారు. ఐదు సంవత్సరాల నుండి వైసీపీ ప్రభుత్వం పెట్టిన ఇబ్బందులను ఎదుర్కొంటూ కార్యకర్తలకు నాయకులకు అండగా ఉన్నందున ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు ఆయనను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అరాచక పాలన పోయి రాష్ట్రాన్ని అభివృద్ధి చేసే ప్రభుత్వం వచ్చిందని,నారా చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఇరువురి నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధి, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు నాయకత్వంలో పర్చూరు నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందన్నారు.ఏలూరి పర్చూరు నియోజకవర్గంలోకి 2013 వచ్చిన దగ్గర నుండి నియోజకవర్గం ప్రజలు ఎలాంటి గొడవలు లకుండా ప్రశాంతమైన జీవితాన్ని గడిపారన్నారు.ఈ కార్యక్రమంలో సూరి శెట్టి శ్రీనివాసరావు,షేక్ బాజీ, కొండల రాయుడు, సతీష్, జే.వీరయ్య, పటాన్ మస్తాన్వలి, సుధాకర్ సుభాని, అనుక్, నాయకులు పాల్గొన్నారు.

రామోజీరావుకు మాలకొండయ్య నివాళి

విశాలాంధ్ర - వేటపాలెం : మండల పరిధిలోని టీడీపీ కార్యాలయంలో పార్టీ నాయకులతో కలిసి స్థానిక శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య ఈనాడు సంస్థల అధినేత రామోజీరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పత్రికా స్వేచ్ఛను స్వేచ్ఛను కాపాడడానికి రామోజీరావు చేసిన కృషి లేదని, పత్రిక రంగాన్ని కొత్త కోరవడిని సృష్టించిన ఘనత ఆయనకే దక్కుతుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు సమాజానికి రామోజీ గారు చేసిన సేవలను కొనియాడుతూ తమ తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు , ప్రజలు పాల్గొన్నారు.

వైసీపీకి అందని 'చీరాల'

విశాలాంధ్ర - చీరాల రూరల్ : నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి అందని ద్రాక్షగా తయారయ్యింది.బలమైన అభ్యర్ధులను నిలబెట్టినప్పటికీ విజయం అందకుండా దూరం జరుగుతున్నది. రాష్ట్ర విభజన అనంతరం 2014వ సంవత్సరం జరిగిన ఎన్నికలలో త్రిముఖ పోరు జరిగింది.నవోదయ పార్టీ తరపున పోటీ చేసిన ఆమంచి కృష్ణమోహన్ విజయం సాధించి, అనంతరం తెలుగుదేశం పార్టీకి జై కొట్టారు.వైకాపా తరపున పోటీ చేసిన యడం బాలాజీ మూడవ స్థానంతో సరిపెట్టుకున్నారు.2019 ఎన్నికలలో తెదేపా అభ్యర్థిగా కరణం బలరామ కృష్ణమూర్తి, వైకాపా అభ్యర్థిగా ఆమంచి కృష్ణమోహన్ ముఖాముఖీ తలపడ్డారు. రాష్ట్ర వ్యాప్తంగా వైకాపా గాలి వీచినప్పటికీ చీరాలలో తెదేపా అభ్యర్ధి ఘన విజయం సాధించారు. 2024 సార్వత్రిక ఎన్నికలలో జరిగిన త్రిముఖ పోరులో తెదేపా,భాజపా,జనసేన పార్టీల ఉమ్మడి అభ్యర్ధి ఎం.ఎం కొండయ్య విజయం సాధించగా వైకాపా అభ్యర్ధి కరణం వెంకటేష్ ఓటమి పాలయ్యారు. మొత్తానికి చీరాల నియోజకవర్గం వైకాపాకు కొరకరాని కొయ్యగా తయారయ్యింది. భవిష్యత్తు లోనన్నా చీరాల నియోజకవర్గంలో విజయం సాధించి వైకాపా జెండా ఎగురవెస్తుందేమో వేచిచూడాలి.

మాలకొండయ్యను కలసిన ఎస్సై సురేష్

విశాలాంధ్ర - వేటపాలెం : మండల పరిధి లోని కొత్తపేట తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో స్థానిక శాసనసభ్యులు మద్దులూరి మాలకొండ య్యను వేటపాలెం ఎస్సై జి.సురేష్ మర్యాద పూర్వ కంగా కలిసి నూతనంగా ఎన్నికైన శాసనసభ్యునికి శుభాకాంక్షలు తెలిపారు.ఎన్నికల సమయంలో లా అండ్ ఆర్డర్‌ను పాటించి ఎలాంటి అల్లర్లు జరగకుండా పోలీస్ శాఖ సమర్ధ వంతంగా నిర్వర్తించిందని పోలీస్ శాఖను స్థానిక శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య అభినందించారు.

ఉపాధ్యాయుల సస్పెన్షన్ ఎత్తివేయాలి

- అనారోగ్యంతో హాజరుకాని ఉపాధ్యాయులు
- మానవతా దృక్పథంలో ఆలోచించాలని ఎస్టీయూ విజ్ఞప్తి

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : ఎన్నికల విధులకు అనారోగ్య రీత్యా హాజరుకాని ఉపాధ్యాయుల సస్పెన్షన్లను మానవతా దృక్పథంతో ఎత్తివేయాలని ఏపి ఎస్టీఎఫ్ జాతీయ ఆర్థిక కార్యదర్శి జోసఫ్‌సుధీర్‌బాబు కోరారు. రాష్ట్రోపాధ్యాయ సంఘం (ఎస్టీయూ) జిల్లా శాఖ ప్రథమ కార్యవర్గ సమావేశం జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు బడుగు శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన జోసఫ్ సుధీర్‌బాబు మాట్లాడుతూ నాసిరకమైన జేవీకే కిట్లను విద్యార్థులకు సరఫరా చేసి అనేక అవకతవకలకు పాల్పడిన వారిని అక్రమ బదిలీలు దగ్గరుండి చేయించిన విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ పై విచారణ కమిటీ వేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ప్రవీణ్ ప్రకాష్ గత ప్రభుత్వ కాలంలో అన్యాయంగా చేసిన ఉపాధ్యాయుల సస్పెన్షన్లు, మెమోలు, పెండింగ్ చార్జీమేమోలను వెంటనే రద్దు చేయాలన్నారు.నూతన విద్యా విధానాన్ని పునఃపరిశీలన చేయాలని, జీవో 117 రద్దు చేయాలని, కొత్త ప్రభుత్వాన్ని కోరారు. జిల్లా అధ్యక్షులు బడుగు శ్రీనివాస్ మాట్లాడుతూ కొత్త ప్రభుత్వం వెంటనే ఐఆర్ ప్రకటించి, రిటైరైన ఉద్యోగ ఉపాధ్యాయులకు వెంటనే పదవి విరమణ ప్రయోజనాలు చెల్లించాలని నూతన ప్రభుత్వాన్ని కోరారు.జిల్లా ప్రధాన కార్యదర్శి గుడివాడ అమరనాథ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఉపాధ్యాయుల సమస్యల పట్ల చిత్తశుద్ధితో పనిచేసే సంఘం రాష్ట్రో ఉపాధ్యాయ సంఘం అని, ఉపాధ్యాయులు అందరూ ఎస్టీయు సభ్యులు కావలసినదిగా పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా గౌరవ అధ్యక్షులు చందు వెంకటేశ్వరరావు, ఆర్థిక కార్యదర్శి బొంతా వెంకటేశ్వర్లు,రాష్ట్ర కౌన్సిలర్లు గుగ్గిలం ఉదయ శంకర్,చందా నరసింహారావు, జిల్లా కార్యవర్గ సభ్యులు నూరుబాషా సుభాని,బత్తుల నాగరాజు, ముజఫర్ జానీ,ఆసిఫ్ అలీ, శివాంజనేయులు, జి.రమేష్ బాబు, కరీముల్లా, ప్రసాద్, ఏసురత్నం, ఓ.శ్రీనివాసరావు, ఏవీ నారాయణ, నర్రా సుబ్బారావు, హర్షదుల్ల బేగ్, పీవీస్ ప్రసాద్, రాజేంద్ర వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

జనసేన గెలుపునకు 'పవన్' కృషి అమోఘం

విశాలాంధ్ర - వేటపాలెం : జాండ్రపేట శివాలయంలోని కళ్యాణ మండపంలో యూకే ఎన్నారైలు బట్ట రవి వర్మ, బట్ట రుద్ర వర్మ ఆధ్వర్యంలో శనివారం అన్నదానం, పాలాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ నాసిక వీరభద్రయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి అభ్యర్థులు విజయం సాధించేందుకు జనసేనని పవన్ కళ్యాణ్ చేసిన కృషి అమోఘం అద్వితీయమన్నారు. పవన్ కళ్యాణ్ ఎక్కడ తగ్గాలో ఎక్కడ నెగ్గాలో తెలిసిన వ్యక్తిని అన్నారు.చీరాల నియోజకవర్గ పరిధిలో చేనేతలు అధికంగా ఉన్నారని,వారి సమస్యల సాధన కోసం కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదన్నారు.వేటపాలెం మండల జనసేన పార్టీఅధ్యక్షుడు ఉగ్గిరాల మార్కండేయులు మాట్లాడుతూ ప్రధాని మోడీజీ,చంద్రబాబు,పవన్ కళ్యాణ్‌లు త్రిమూర్తులుగా వ్యవహరించి రాష్ట్రంలో రాక్షస పాలన అంతమొందించేందుకు కృషి చేశారని తెలిపారు.సీనియర్ టీడీపీ నాయకులు సిద్ది వెంకట బుచ్చేశ్వరరావు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ మాట తప్పని మడమతిప్పని వ్యక్తిని కొనియాడారు. సమస్యల పోరాటంలో ఆయన కాయనే సాధ్యమని వివరించారు. చేనేత సమస్యల సాధన కోసం కృషి చేసి కొంత మేరకు విజయం సాధించారని అన్నారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు.200 పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బట్ట మోహన్‌రావు పుష్పవల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బట్ట మోహన్ రావు,జనసేన వీర సైనికులు బుద్ధి శ్రీహర్ష,మామిడాల శ్రీనివాసరావు, అనుమాల శెట్టి కిషోర్, వేటపాలెం పట్టభద్రుల సంఘం అధ్యక్షుడు ప్రతి వెంకట సుబ్బారావు, జ్యోతి ర్మయి దేవాంగ సంఘం అధ్యక్షుడు గౌర బతుని రవిబాబు, జిల్లా దేవాంగ సంక్షే మ సంఘం అధ్యక్షుడు కూర్మా రాహుల్ జి. ఉపాధ్యాయులు పింజల శ్రీనివాస రావు, గుత్తి పరంజ్యోతి పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు బీజేపీ నాయకుల పరిశీలన

విశాలాంధ్ర - రేపల్లె : రేపల్లె రైల్వే స్టేషన్లో జరుగుతున్న అభివృద్ధి పనులు పరిశీలించిన బీజేపీ నాయకులు,కార్యకర్తలు ఇక్కడ జరుగుతున్న పనులు వేగవంతం చేయాలని రైల్వే కాంట్రాక్టర్లను కోరారు.అంతేకాకుండా రేపల్లె రైల్వే స్టేషన్ చరిత్రలో కనివిని ఎరుగని విధంగా అభివృద్ధికి నిధులు కేంద్రం ఇవ్వటం జరిగింది, రేపల్లెకు 25.5 కోట్లు నిధులు కేటాయించినందుకు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి రేపల్లె బిజెపి నాయకులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పిన్ని సాంబశివరావు, చారుగుండ్ల కిషోర్ బాబు,మోర్ల కృష్ణ ప్రసాద్,బందారు రమేష్,కోసవు రెడ్డి సుబ్రహ్మణ్యం, బొమ్మిడి ప్రసాద్,దామెర్ల వెంకటేశ్వరరావు, బోయిన ఉయ్యూరు, సుమానం ఆంజనేయ శర్మ తదితరులు పాల్గొన్నారు.

10న సాధారణ సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర - నిజాంపట్నం : మండల ప్రజా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం ఈ నెల 10న సోమవారం ఉదయం 10 గంటలకు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో ఆర్.దేవసేన కుమారి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు (ఎంపీపీ) మోపిదేవి విజయనిర్మల అధ్యక్షతన జరిగే ఈ సమావేశంలో మండలంలోని అన్ని శాఖల అధికారులు, ఎంపీటీసీ సభ్యులు, గ్రామ సర్పంచులు తప్పక హాజరు కావాలని ఎంపీడీవో కోరారు.

నేతాజీ స్ఫూర్తితో సేవా కార్యక్రమాలు

విశాలాంధ్ర - చీరాల : నేతాజీ స్ఫూర్తితో సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తామని నేతాజీ సేవా సమితి సభ్యులు అన్నారు.నేతాజీ సేవా సమితి, పేరాల వారి ఆధ్వర్యంలో శనివారం పేరాల చిన్న రథం సెంటర్ వద్ద నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహం వద్ద అల్పాహార వితరణ కార్యక్రమం నిర్వహించారు. తొలుత బోస్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు.ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ మెడికల్ అండ్ హెల్త్ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ కేతు విద్యాసాగర్ హాజరయ్యారు. నేతాజీ స్ఫూర్తితో సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నేతాజీ సేవా సమితిఅధ్యక్ష కార్యదర్శులు చుండూరి కృష్ణమూర్తి పవని భాను చంద్రమూర్తి,సభ్యులు రామారావు, మణిబాబు, రవి కుమార్, చంద్రమౌళి, కొత్త వెంకటేశ్వరరావు, రెహమాన్ పాల్గొన్నారు.

జలార్తమ్మ కాలనీలో గోవింద నామస్మరణ

విశాలాంధ్ర - రేపల్లె : సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో టీటీడీ ఆర్థిక నిధులతో పోటుమెరక జలార్తమ్మ కాలనీ యస్టీ కాలనీలో నిర్మాణమైన వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.జిల్లా ధర్మ ప్రచారక్ జంజనం హేమశంకరరావు మాట్లాడుతూ గోవిందుడు అందరి వాడని గోవింద నామస్మరణతో కలియుగంలో ముక్తిని పొందవచ్చు భక్తి జ్ఞాన మార్గాల ద్వారా ఆ స్వామిని దర్శించిన నిరూపణలని వివరించారు. ఈ నెలలో జరుగు ఇంటింటి ధర్మ ప్రచార కరపత్రాలు, స్టిక్కర్లను ఆవిష్కరించారు. కాగితాల రాంబాబు, జానకమ్మ దంపతుల కుమారులు వెంకటేశ్వరరావు. అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో చెంచయ్య, సుందరామిరెడ్డి, శ్రీకృష్ణ, కోటయ్య, కామయ్య, అర్చకులు మహేష్ , దేవాలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్డీఏ ప్రభుత్వంలో బీసీలకు పెద్దపీట

- కొక్కిలిగడ్డ శ్రీనివాసరాజు

విశాలాంధ్ర - రేపల్లె : ఎన్డీఏ డబల్ ఇంజన్ సర్కార్ బీసీలకు పెద్దపీట సముచిత స్థానం ఉంటుందని భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు కొక్కిలిగడ్డ శ్రీనివాస రాజు ఆశాభావం వ్యక్తం చేశారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వంలో బీసీలను విభజించి 56 కార్పొరేషన్లుగా నియమించారు కానీ ఎటువంటి విధివిధానాలు ఏర్పాటు చేయలేదన్నారు.కార్పొరేషన్లకు బడ్జెట్ కేటాయింపు చేయకుండా పదవులు అలంకారప్రాయంగా చేశారని వెల్లడించారు.రాజకీయ నిరుద్యోగులుగా ఉన్న నాయకులకు ఈ కార్పొరేషన్ పదవులు కట్టబెట్టి అభివృద్ధిని విస్మరించారని విమర్శించారు.ఎటువంటి నిధులు కేటాయింపులు చేయకపోవడంతో వారు ఉత్సవ విగ్రహాల రూపంలో మిగిలిపోయారని ఆరోపించారు. నవరత్నాలు,ఇతర సంక్షేమ పథకాలు బీసీ లకు ఇచ్చే నిధులు అని చెప్పుకున్నారన్నారు. ఎన్డీఏ ప్రభుత్వము, బీసీ లకు పూర్తిస్థాయిలో న్యాయం చేస్తుందన్నారు. రాష్ట్రంలో జనాభా ప్రాతిపదికన వారి ఆదాయాన్ని బట్టి ప్రభుత్వం నుండి నిధులు నిధులు కేటాయింపు జరిగేలా కృషి చేస్తానని ఆయన అన్నారు. జిల్లాలో బీసీ వర్గాల అభివృద్ధికి తోడ్పాటు అందిస్తానన్నారు. వారికి అన్ని వేళలా అందుబాటులో ఉండి బీసీ సంక్షేమం కోసం పనిచేస్తామన్నారు. జిల్లాలోని మత్స్యకారులకు ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన పథకం కింద లబ్ధి చేకూరే విధంగా కృషి చేస్తానన్నారు. బీసీ కులాల్లో చేతి వృత్తిలో ఉన్నవారికి విశ్వకర్మ యోజన ద్వారా లబ్ధి చేకూరే విధంగా తన వంతు కృషి చేస్తానని కొక్కిలిగడ్డ శ్రీనివాస రాజు పేర్కొన్నారు.

సముద్రాలు మానవాళికి మహోపకారం

విశాలాంధ్ర - బాపట్ల : సముద్రాలు మానవాళికి మహోపకారం చేస్తాయి, భూ వాతావరణ సమతుల్యతను పరిరక్షించడంలో అద్భుతమైన పాత్రను పోషిస్తాయి, భూతాపాన్ని నియంత్రిస్తాయని ఫోరం కార్యదర్శి డాక్టర్ పిసి సాయిబాబు అన్నారు.ప్రపంచ సాగర దినోత్సవం' సందర్భంగా శనివారం ఫోరం ఫర్ బెటర్ బాపట్ల ఆధ్వర్యంలో ఎస్.ఎం.జి బాలికల ఉన్నత పాఠశాల లోజరిగిన కార్యక్రమంలో విద్యార్థులు సముద్రాలను పరిరక్షిస్తామని ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ బొగ్గు పులుసు వాయువును శోషించుకుని,ప్రాణవాయువును మనకు అందిస్తాయి, జీవ వైవిధ్యానికి పట్టుగొమ్మలు,ఎన్నో రకాల జీవులు, జంతువులకు ఆవాసాలు, ఇవి భూగోళానికి ఊపిరితిత్తులు, కోట్లాది రూపాయల విలువైన వనరులను అవి మనకు అందిస్తాయన్నారు. మానవాళికి ఎంతగానో ఉపయోగపడే సముద్రాలను మనం కలుషితం చేస్తున్నామని వాటిని ప్లాస్టిక్ వ్యర్థాలతో నింపేయటంతో ఎన్నో జీవరాసులు అంతరిస్తున్నాయన్నారు. దీనివల్ల జీవ వైద్యం దెబ్బతింటుంది సముద్రాలను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం టి.రమాదేవి, సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేలు 79శాతం నేర చరితులే...

ఫోరం కార్యదర్శి డాక్టర్ పీసీ సాయిబాబు

విశాలాంధ్ర - బాపట్ల : రాష్ట్రంలో నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్యేలలో 79 శాతం మంది నేరచరితులు అని ఫోరం కార్యదర్శి డాక్టర్ పీసీ సాయిబాబు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందులో 56 శాతం మంది తీవ్రమైన నేరాలో పణలను ఎదుర్కొంటున్నారని అన్నారు. ఏపి ఎమ్మెల్యేల నేర చరిత్ర 2014వ సంవత్సరం నుండి క్రమేపి పెరుగుతూ వస్తుందన్నారు. 2014లో 49 శాతం మంది నేరచరితులుగా ఉంటే,2019లో 55శాతం మంది నేరచరితులు ఉన్నారన్నారు. ప్రస్తుతం 2024లో 79 శాతానికి పెరగడం విశేషం అన్నారు. బిజెపి ఎమ్మెల్యేలలో 88శాతం మంది నేర చరిత్ర కలిగి ఉన్నారని, టీడీపీ ఎమ్మెల్యేలలో 86 శాతం మంది నేర చరిత్ర కలిగి ఉన్నారని అన్నారు.

వైఎస్ఆర్పీపీ ఎమ్మెల్యేలలో 55 శాతం,జనసేన ఎమ్మెల్యేలలో 48శాతం మంది నేర చరిత్ర కలిగి ఉన్నారన్నారు.ఏపి ఎమ్మెల్యేలలో 93 శాతం మంది కోటీశ్వరులు,వీరి సగటు ఆస్తి విలువ రు.65.07 కోట్లుగా ఉందన్నారు. ఇది జాతీయ ఎంపీల సగటు కంటే చాల ఎక్కువ అన్నారు.

రామోజీరావు మృతికి ప్రగాఢ సంతాపం

విశాలాంధ్ర - రేపల్లె : ఈనాడు గ్రూప్స్ అధినేత పద్మ విభూషణ్ కీర్తిశేషులు సిహెచ్ రామోజీరావు ఆకస్మిక మృతి పట్ల రేపల్లె పాత తాలూకా ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనార్టీ సమైక్య ఎస్సీ ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రతినిధులు ఒక ప్రకటనలో ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలిపారు.ఆయన మృతి సినీ రంగానికి, మీడియా రంగానికి తీరని లోటుని అసోసియేషన్ ప్రతినిధులు అన్నారు.ఆయన కుటుంబ సభ్యు లకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఎస్సీ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు భాస్కరరావు, పాత రేపల్లె తాలూకా ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ సమైక్య ప్రతినిధులు దారం సాంబ శివరావు, శ్రీనివాసరావు, డి.అమర్నాథ్, బి.వెంకటేశ్వ రరావు, సిహెచ్ లక్ష్మణరావు, తాహెర్ అహ్మద్ సాజిద్ భాష, చిన్న, వెంకటేశ్వరరావు, వెంకట్, పి.సత్య సాయిబాబు, బాబు రావు, వెంకటేశ్వరరావు, సాంబశివరావు ఘన నివాళులర్పించారు.

భాష్యం ప్రవీణ్‌కు జనసేన నేతల అభినందనలు

విశాలాంధ్ర-పెదకూరపాడు : పెదకూరపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే భాష్యం ప్రవీణకు శనివారం ఎమ్మెల్యే కార్యాలయంలో పెదకూరపాడు మండల జనసేన ఆధ్వర్యంలో అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల జనసేన అధ్యక్షులు మల్లెల వెంకట చలపతి రావు, చందు మురళి, అప్పారావు, రమేష్, హనుమంతరావు, శివయ్య జనసేన యూత్ ఆధ్వర్యంలో మే 13 జరిగిన ఎన్నికలలో ఘన విజయంపై విజయం సాధించడంలో గతంలో ఎన్నడలేని విధంగా అత్యధిక మెజార్టీతో ప్రవీణ్ గెలు పొందటం శుభ పరిణిమన్నారు.

కొండెక్కిన కూరగాయ ధరలు

విశాలాంధ్ర - రేపల్లె : కూరగాయ ధరలు,నిత్యవసర వస్తువులు సామాన్యుడికి, పేద వాడికి అందకుండా పోయాయి. ముఖ్యంగా కూరగాయ ధరలు అక్షరాల 80 నుండి 100 రూపాయలు వ్యాపారస్తులు అమ్ముతున్నారు. ఇక నిత్యవసర వస్తువులు అయితే ఉన్న రేట్లకు మరో కొంత జోడించి మరి వ్యాపారస్తులు వ్యాపారం చేస్తున్నారు. ఉదయం వేళలో టిఫిన్, టీ చేద్దామన్నా కూడా అవకాశం లేకుండా పోయింది. ఇప్పటికైనా ధరలను నియంత్రించే చర్యలు అధికారులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

నేటి నుంచి కళాంజలి నాటకోత్సవాలు

విశాలాంధ్ర - చీరాల : చీరాల కళంజలి ఆధ్వర్యంలో ఆదివారం నుండి ఐదు రోజుల పాటు నాటకోత్సవాలు జరుగుతాయని సంస్థ అధ్యక్ష కార్యదర్శులు ఏకాంబరేశ్వర బాబు, సాంబశివరావులు తెలిపారు. చీరాల కస్తూరి బా మున్సిపల్ గర్ల్స్ హైస్కూల్లో ప్రతిరోజూ రెండు నాటకాలతో పాటు ఏక పాత్రలు, నృత్య ప్రదర్శనలు ఉంటాయని వారు అన్నారు. ప్రముఖ వైద్యులు వేంకటేశ్వర ప్రసాద్, కళాప్రాంగణంలో జరిగే ప్రదర్శనలకు ప్రేక్షకులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ప్రజలను కోరారు. ప్రదర్శనకి సహకరిస్తున్న అధికారులకు, దాతలకు, కళాకారులకు, సంస్థ తరపున ధన్యవాదాలు తెలియజేశారు.

మహారాజశ్రీ వినుకొండ
జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S. No. 304/2020

Between :

షేక్ కరిముల్లా ..... వాది

And

బాణావతు వెంకటేశ్వర నాయక్ మరియు ఇద్దరు .... ప్రతివాదులు

To :

2వ ప్రతివాది :
షేక్ హుస్సేన్‌బి, భర్త మస్తాన్ వలి
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా దగ్గర
అద్దంకి టౌన్ మరియు మండలం
బాపట్ల జిల్లా, ఎ.పి.

పై నెంబరు దావాలో 2వ ప్రతివాది మరియు అందుగల I.A.No. 313/2020లో 2వ రెస్పాండెంట్ అయిన నీకు శ్రీ కోర్టువారు ఎన్ని పర్యాయములు సమను మరియు నోటీసు పంపినను నీవు తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నందున పేపరు పబ్లికేషన్ ద్వారా శ్రీ కోర్టు వారు నోటీసు ఆర్డరు వేసినందున ది.21-06-2024 ఉదయం 10.00 గంటలకు పైన తెలిపిన శ్రీ కోర్టు నందు నీవు స్వయంగా గాని లేక ప్లీడరు గారి ద్వారా కాని హాజరై ఏమైనా ఆక్షేపణలు ఉన్నచో తెలియజేసుకొనవలయును లేనియెడల నీ పరోక్షమున పై దావా తీర్మానము చేయబడును.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో)
వాయిదా తేది:21-06-2024

గంథం వెంకటేశ్వర్లు, బి.ఏ. బి.యల్.
న్యాయవాది & నోటరి, వినుకొండ,
పల్నాడు జిల్లా,
సెల్ : 7382041343
వినుకొండ, తేది: 08-06-2024

రామోజీరావు మృతి తెలుగు ప్రజలకు తీరని లోటు

నివాళులర్పించిన పలువురి నాయకులు

విశాలాంధ్ర - యద్దనపూడి : రామోజీ గ్రూపు సంస్థల అధినేత చెరుకూరి రామోజీరావు శనివారం ఉదయం తెల్లవారు జామున అనారోగ్యంతో ఆసుపత్రిలో మృతి చెందటం పట్ల యద్దనపూడి మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రగాఢ సంతాపం తెలియజేశారు. శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు ఆదేశాల మేరకు నియోజకవర్గంలోని పలు గ్రామాలలో రామోజీరావు చిత్రపటానికి తెదేపా కార్యకర్తలు, నాయకులు పూల మాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.1962లో మార్గదర్శి చిట్ ఫండ్ వ్యాపారంతో ప్రారంభమైన రామోజీరావు జీవితం ప్రపంచమంతా వ్యాప్తి చెంది సినిమాలు, ఈటీవీ,ఈనాడు దినపత్రిక,అన్నదాత వ్యవసాయ పత్రిక, ప్రియా పచ్చళ్ళు రామోజీ ఫిలింసిటీ అంతర్జాతీయ ఖ్యాతి చెందిన రామోజీ ఫిలిం సిటీ లాంటి ఎన్నో వ్యాపారాలను కొత్త పుంతలు తొక్కిస్తూ ఎందరో జర్నలిస్టులకు ఉపాధి అవకాశాలు కల్పించి అక్షరాభ్యాసం చేసిన,రమాదేవి పబ్లిక్ స్కూల్ ను స్థాపించి ఎందరికో విద్యాభ్యాసం చేయటం,తుఫానులు రాష్ట్రంలో ప్రళయాలు ఎందరో గూడు కోల్పోయిన సందర్భంలో ఆయా గ్రామాలను దత్తత తీసుకొని గూడు లేని వారికి ఇల్లు కట్టించిన ఘనత ఈనాడు సంస్థల రాము ఈనాడు సంస్థల అధినేత చెరుకూరి రామోజీరావుకి దక్కిందని ఆయన మరణం వివిధ రాష్ట్రాలతో పాటు తెలుగు ప్రజలకు తీరని లోటు అని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నల్లపునేని రంగయ్య చౌదరి తన సంతాపంలో తెలియజేశారు. యద్దనపూడి, పూనూరు గ్రామాలతో పాటు గన్నవరం గ్రామంలో రామోజీ చిత్రపటానికి పూల మాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో టిటిసి గొట్టిపాటి సతీష్ కుమార్,సోమేపల్లి బాబు, సోమేపల్లి నరసింహారావు,ప్రత్తిపాటి రామకృష్ణ , దేవగిరి అబ్బిరెడ్డి, చెరుకూరి పున్నారావు, పఠాన్ ఖాజావలి, పటాన్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

మార్కాపురం : ఈనాడు గ్రూపు సంస్థల వ్యవస్థాపకులు సీహెచ్ రామోజీ లాంటి అసాధారణ మేధావి మృతి చెందడం తెలుగు రాష్ట్ర ప్రజలకే కాకుండా యావత్తు దేశానికే తీరనిలోటని నియోజకవర్గ టీడీపీ నాయకులు కందుల రామిరెడ్డి అన్నారు. టీడీపీ ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం పార్టీ కార్యాలయంలో రామోజీ చిత్రపటానికి పూలమాలలు వేసి పార్టీ నాయకులు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ టీడీపీ అధ్యక్షులు డాక్టర్ ఎస్కె మౌలాలి, టీడీపీ మునిసిపల్ కౌన్సిలర్ నాలి కొండయ్య మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రాజకీయ భిక్ష పెట్టిన రామోజీ : ఎమ్మెల్యే కందుల

విశాలాంధ్ర - మార్కాపురం : పత్రికా రంగంలోను, సినీ ప్రపంచంలో అసాధారణమైన సేవలు అందించిన సీహెచ్ రామోజి రావు మృతి వార్త తనకు దిగ్భ్రాంతికి గురిచేసిందని ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి విచారం వెలుబుచ్చారు. తాను రాజకీయాల్లోకి రాకముందు 2004వ సంవత్సరంలో టీడీపీ రాష్ట్ర నాయకులు కంభంపాటి రామ్మోహన్‌రావుతో కలిసి రామోజీతో మాట్లాడటం జరిగిందని, ఈ సందర్భంగా సమాజసేవ గురించి ఆయన చెప్పిన మాటలు స్ఫూర్తి దాయకమని అన్నారు. రామోజీ మృతి ఈనాడు పత్రికకు కాకుండా దేశానికి తీరనిలోటని అన్నారు. తుది శ్వాస వరకు నమ్ముకున్న సిద్ధాంతం కోసం లక్ష్య సాధన కోసం అలుపెరగని పోరాటాలు చేసిన రామోజీరావు ఆశయాలు తనకు ఆదర్శనీయమని ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు.

రామోజీరావు ఒక దిక్సూచి : ఏపీయూడబ్ల్యూజే సంతాపం

విశాలాంధ్ర - ఒంగోలు టౌన్ : ఈనాడు గ్రూపు సంస్థల అధినేత సి.హెచ్.రామోజీరావు మృతి తీవ్ర దిగ్భ్రాంతి కలిగించిందని, ఆయన మృతితో తెలుగు పత్రికారంగం ఒక దిక్సూచిని కోల్పోయిందని ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ రాష్ట్ర నాయకులు అలుగులు సురేష్, జిల్లా కార్యదర్శి దాసరి కనకయ్య ఒక సంయుక్త ప్రకటనలో సంతాపం తెలిపారు. 70వ దశకంలో ఈనాడు పత్రికను స్థాపించడం ద్వారా తెలుగు పత్రికా రంగంలో నూతన ఒరవడిని ప్రవేశపెట్టి ఆ రంగానికి జవసత్వాలను సమకూర్చారని, ఈనాడు నమూనా విజయవంతం కావడంతో మిగిలిన పత్రికలకు అది ఒక ఒక ప్రమాణంగా నిలిచిందని, ఆ రకంగా తెలుగు పత్రికారంగ చరిత్రను రామోజీరావు తిరగరాసారని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. ఐదు దశాబ్దాలుగా తెలుగుపత్రికా రంగంలో వృత్తి విలువలను, ప్రమాణాలను, భాషా నైపుణ్యాలను, పెంపొందించడానికి నిరంతర శిక్షణ ఇవ్వడం ద్వారా వృత్తి నిపుణులైన కొత్తతరం జర్నలిస్టులను ఆయన తయారు చేసారని, తద్వారా పత్రికారంగంపై తనదైన గాఢమైన ముద్ర వేశారని తెలిపారు. ఈనాడు దినపత్రికతో పాటు చతుర, విపుల, అన్నదాత మాస పత్రికలు, ఈటీవి, సినిమా మాధ్యమాల ద్వారా తెలుగు సమాజానికి అపురూపమైన సేవలు అందించారని, రామోజీ ఫిల్మ్ సిటీ నిర్మాణం ద్వారా భారతీయ చలనచిత్ర రంగానికి ఒక అద్భుతమైన కానుకను అందచేసారని, ఆంధ్రప్రదేశ్ రాజకీయ, సామాజిక, సాంస్కృతిక రంగాలకు వివిధరూపాలలో రామోజీరావు చేసిన దోహదం చిరస్మరణీయ మైనదని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. రామోజీరావు మృతితో తెలుగు పత్రికా రంగం ఒక దిక్సూచిని కోల్పోయిందని సోమసుందర్ సంతాపం తెలిపారు. కుటుంబ సభ్యులకు, ఈనాడు గ్రూపు సంస్థల సిబ్బందికి సోమసుందర్ సానుభూతి తెలిపారు.

రామోజీ మృతి రాష్ట్రానికి, పత్రికా రంగానికి తీరని లోటు
మండల టీడీపీ పార్టీ అధ్యక్షులు బొమ్మనబోయిన వెంగయ్య

సీఎస్‌పురం : ఈనాడు గ్రూపుల సంస్థల చైర్మన్ చెరుకూరి రామోజీరావు అకాల మరణం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి, పత్రికా రంగానికి తీరనిలోటని మండల టీడీపీ పార్టీ అధ్యక్షులు బొమ్మనబోయిన వెంగయ్య అన్నారు. స్థానిక టీడీపీ కార్యాలయం నందు శనివారం తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బొమ్మనబోయిన వెంగయ్య మాట్లాడుతూ ఈనాడు పత్రిక స్థాపించి ఈనాడు జర్నలిజం స్కూల్ ద్వారా ఎంతో మంది జర్నలిస్టులను తీర్చి దిద్దారని ఆయన కొనియాడారు. కార్యక్రమంలో మండల టీడీపీ నాయ కులు నాగిశెట్టి చినమాలకొండయ్య, మన్నేపల్లి శ్రీనివాసులు, పునుగుపాటి రవి కుమార్, అట్లూరి రామకృష్ణం రాజు, బత్తుల వెంకటాద్రి, దాసరి మల్లికార్జున, మిరియం మల్లికార్జున, బోయన మాలకొండయ్య, బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు ఇండ్లా వెంకటసత్యం తదితరులు పాల్గొన్నారు.

9న జీ తెలుగులో డ్రామా జూనియర్స్ సీజన్ 7

విశాలాంధ్ర-గుంటూరు : అత్యంత ప్రేక్షకాదరణ పొందిన జీ తెలుగు డ్రామా జూనియర్స్ కొత్త సీజన్ ప్రారంభం కానుందనీ సంస్థ ప్రతినిదులు ఒక ప్రకటనలో తెలిపారు. విజయవంతంగా 6 సీజన్లు పూర్తిచేసుకున్న జీ తెలుగు డ్రామా జూనియర్స్ 7వ సీజన్ ఈ నెల 9న, సా॥ 6:00 గంటలకు! ప్రతి ఆదివారం రాత్రి 9:00 గంటలకు ప్రసారమవుతుంద న్నారు. భావోద్వేగం నిండిన కథతో ప్రేక్షకుల హృదయాలను తాకే కథతో రూపొందుతున్న సరికొత్త సీరియల్ మేఘ సందేశం ఈ నెల 10 నుంచి సోమవారం నుంచి శనివారం వరకు ప్రతిరోజు రాత్రి 7:30 గంటలకు!! ప్రసారం కానున్నద న్నారు. డ్రామా జూనియర్స్ సీజన్ 7కు కూడా సీనియర్ నటి జయప్రద జడ్జిగా కొనసాగనున్నారన్నారు. టాలీవుడ్ కమెడియన్, దర్శకుడు బలగం వేణు, అందాల నటి పూర్ణ కూడా న్యాయనిర్ణేతలుగా వ్యవహరించి పిల్లల్లోని ప్రతిభను గుర్తించి ప్రోత్సహించనున్నారన్నారు. చిన్న పిల్లలను కళాకారులుగా ఎదగడానికి, ప్రేక్షకులను అలరించ డానికి జీ తెలుగు అద్భుత అవకాశాన్ని అందిస్తోందన్నారు. ఇక ఈ సీజన్‌కి ప్రముఖ నటుడు, నిర్మాత శ్రీరామ్ వెంకట్ వ్యాఖ్యాతగా, పడమటి సంధ్యారాగం సీరియల్ అధ్య, రామలక్ష్మి మెంటర్స్‌గా వ్యవహరిస్తున్నారు.

తాళాయపాలెం శైవక్షేత్రంలో చోరీ

విశాలాంధ్ర-తుళ్లూరు : రాజధాని పరిధిలోని మందడం శివారు గ్రామం తాళ్లాయపాలెంలో ఉన్న శ్రీ శైవక్షేత్రంలో శుక్రవారం రాత్రి దొంగతనం జరిగింది. ఆలయంలో శివుని వెండి పాదుకలు అపహర ణకు గురయ్యాయి. తాడికొండ నియోజక వర్గ శాసన సభ్యులుగా ఎన్నికైన తెనాలి శ్రావణ్ కుమార్ శనివారం శైవక్షేత్రంకు వెళ్లి పీఠాధిపతి శివస్వామిని దొంగతనం గురించి అడిగి తెలుసుకున్నారు. దొంగలను త్వరితగతిన పట్టుకోవాలని సీఐ షేక్. సుభానిని శ్రావణ్ కుమార్ కోరారు. శ్రావణ్ కుమార్ వెంట టీడీపీ నాయకులు ధనేకుల సుబ్బారావు, బెల్లంకొండ నరసింహారావు, చిలకా బసవయ్య, కొండెపాటి సతీష్ చంద్ర (బుజ్జి) ఉన్నారు.

దివంగత రామోజీరావు నివాళులర్పిస్తూ

సైతిక శిల్పం ఏర్పాటు

విశాలాంధ్ర-తాడేపల్లి : సీతానగరం కృష్ణాపుష్కర ఘాట్‌లో ఈనాడు సంస్థల అధినేత దివంగత రామోజీరావుకు నివాళులర్పిస్తూ సైతిక శిల్పం ఏర్పాటు చేశారు. ప్రముఖ సైతిక శిల్పి వరప్రసాద్ ఆధ్వర్యంలో 3గంటలు శ్రమించి ఇసుకతో నిర్మించారు. మొదటిసారికృష్ణానది పుష్కర ఘాట్‌లో ఏర్పాటు చేయటంతో అక్కడికి వచ్చిన స్థానికులు ఆసక్తిగా తిలకిస్తున్నారు.

నారా లోకేష్‌ను కలిసిన ప్రిన్స్ అధినేత మహేష్ పాల్

విశాలాంధ్ర-పొన్నూరు : పొన్నూరు పట్టణానికి చెందిన ప్రిన్స్ సంస్థల అధినేత మహేష్ పాల్ శనివారం తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను టీడీపీ కార్యాలయంలో కలిశారు. మంగళగిరి స్థానం నుంచి అత్యధిక మెజారిటీతో గెలిచి నందుకు నారా లోకేష్‌కు పుష్ప గుచ్ఛంతో శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలో సుపరి పాలన అందించాలని మహేష్ పాల్ లోకేష్‌ను కోరినట్లు తెలిపారు.

రామోజీరావుకు ఘన నివాళులు

విశాలాంధ్ర - రేపల్లె : ఈనాడు గ్రూప్స్ అధినేత రామోజీరావు అకాల మరణానికి చింతిస్తూ రేపల్లె తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఆయన పత్రికా రంగానికి అందిస్తున్న విశేష సేవలను ఈ సందర్భంగా టీడీపీ నాయకులు ప్రస్తావించి ఘన నివాళులర్పించారు, ఆయన మృతి తెలుగు సినీ పరిశ్రమకు పత్రికా రంగానికి తీరని లోటని మాజీ ఎమ్మెల్యే ఎం వెంకటసుబ్బయ్య అన్నారు. ఈ సందర్భంగా రామోజీ రావు చిత్రపటానికి పూలమాలవేసి జోహార్లు నేర్పించారు, అనంతరం రామోజీరావు కుటుంబ సభ్యులకు పార్టీ ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలిపింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ముమ్మనేని వెంకటసుబ్బయ్య ,పి.మురళీధర్ రావు,జీవీ నాగేశ్వరరావు,టి.మల్లికార్జున రావు,సిహెచ్ నాగమల్లేశ్వరరావు గౌడ్,శివ సుబ్రహ్మణ్యం,జి.పట్టాభి రామారావు, ఏ.డానియల్, ఏ.సురేష్,బీమా శంకర్‌రావు, కోటేశ్వరరావు, సాయి గన్నయ్య, వై.శ్రీలక్ష్మి, జి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

శాసనసభ్యులు నక్కా ఆనందబాబు సంతాపం

వేమూరు : ఈనాడు గ్రూపు సంస్థల అధినేత రామోజీరావు మృతికి వేమూరు శాసన సభ్యులు నక్కా ఆనంద బాబు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆనంద్ బాబు క్యాంపు కార్యాలయంలో రామోజీరావు చిత్రపటానికి పూల మాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్రిక, టీవీ,సినీ రంగాలలో తనదైన ముద్ర వేసుకున్న రామోజీరావు తెలుగు రాష్ట్రాల ప్రజలకు తీరని లోటు అన్నారు. సామాన్య కుటుంబంలో జన్మించి క్రమశిక్షణతో అంచెలంచెలుగా ఎదిగి ఈనాడు గ్రూపు సంస్థల స్థాపించి ఎంతోమందికి ఉద్యోగ ఉపాది అవకాశాలు కల్పించారన్నారు. రామోజీరావు జీవితం ఎంతో ఆదర్శనీయమని కొనియాడారు.ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. మండల గ్రామాల్లో ఈనాడు సంస్థల అధిపతి రామోజీరావు మృతికి పలువురు సామాజికవేత్తలు, టీడీపీ నాయకులు తమ సంతాపం వ్యక్తం చేశారు.

రామోజీరావు పార్థీవ దేహానికి ఎమ్మెల్యే గొట్టిపాటి నివాళులు

విశాలాంధ్ర - అద్దంకి : ఈనాడు గ్రూప్ సంస్థల చైర్మన్ మీడియా దిగ్గజం చెరుకూరి రామోజీరావు భౌతిక కాయానికి శనివారం అద్దంకి శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ నివాళులు అర్పించారు.

విలువలుకు విశ్వసనీయతకు మారుపేరు రామోజీరావు

అద్దంకి : విలువలకు విశ్వనీయతకు మారుపేరు రామోజీ రావు అని విశ్రాంత ఆరెడి దేవపాలన అన్నా రు. శనివారం స్థానిక రోటరీ క్లబ్ కార్యాలయంలో రోటరీ సభ్యులు రామోజీరావు చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ రామోజీరావు సామాన్య రైతు కుటుంబంలో జన్మించి స్వశక్తితో విలువలు విశ్వనీయతలతో తను అడుగు పెట్టిన అన్ని రంగాలలో అసమాన్య స్థితికి చేరుకొని ప్రత్యక్షంగా పరోక్షంగా వేల మందికి ఉపాధి కల్పించిన మహానుభావుడని తెలుగు జాతికి ఒక ఆదర్శప్రాయుడని భారత ప్రభుత్వం కూడా పద్మ విభూషణ్ పురస్కారం చేసిందని పేర్కొన్నారు.కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు చిన్ని మురళీకృష్ణ, కార్యదర్శి చప్పిడి వీరయ్య,మాజీ రోటరీ అధ్యక్షులు సంధిరెడ్డి శ్రీనివాసరావు, దివాకర్ దత్తు పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యం

ఎమ్మెల్యే మాలకొండయ్య

విశాలాంధ్ర - చీరాల : చీరాల నియోజకవర్గ అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తానని చీరాల ఎమ్మెల్యే మద్దులూరు మాలకొండయ్య అన్నారు.శనివారం చీరాల నియోజకవర్గ నలుమూలల నుంచి తనను కలిసి శుభాకాంక్షలు తెలిపేందుకు వచ్చిన నాయకులు కార్యకర్తలను మాలకొండయ్య కలిశారు.ఈ సందర్భంగా మాలకొండయ్యమాట్లాడుతూ చీరాలను అభివృద్ధి పథంలో నడిపేందుకు కృషీ చేస్తానని చీరాల ప్రజల అభీష్టం మేరకే చీరాల అభివృద్ధి వుంటుందన్నారు.నియోజకవర్గ ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానన్నారు. తనను గెలిపించేందుకు కృషి చేసిన ప్రతి నాయకుడు, కార్యకర్తకు అండగా ఉంటానన్నారు.రాబోయే రోజుల్లో చంద్రబాబు ఆశీస్సులతో చీరాలను మోడల్ టౌన్‌గా తీర్చిదిద్దుతానన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కొండయ్యను కలిసిన ప్రజా వేదిక నాయకులు

చీరాల నూతన శాసనసభ్యునిగా ఎన్నికైన మాలకొండయ్య ప్రజాభీష్టం మేరకు పనిచేసి ప్రజల మన్ననలు పొందుకోవాలని ప్రజా వేదిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు టీడీపి నాయకులు గుమ్మడి ఏసురత్నం అన్నారు.శనివారం చీరాల టీడీపి కార్యాలయంలో శాసన సభ్యులు మాలకొండయ్య మర్యాపూర్వకంగా ప్రజా వేదిక నాయకులు కలిశారు.ఈ సందర్భంగా మాలకొండయ్య మాట్లాడుతూ చీరాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని చీరాల ప్రజలు తనపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము కానివ్వనన్నారు.ఈ కార్యక్రమంలో దాసరి చిట్టి, గుమ్మడి సూర్య ప్రకాష్,వెల్లంపల్లి ధనరాజ్,సలగల రూబెన్ పాల్గొన్నారు.

జగన్‌ను కలిసిన మాజీ ఎమ్మెల్యే కేపీ

విశాలాంధ్ర - మార్కాపురం : సార్వత్రిక ఎన్నికల అనంతరం గిద్దలూరు నియోజకవర్గ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కేపీ నాగార్జునరెడ్డి శుక్రవారం అమరావతిలో అపద్ధర్మ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గిద్దలూరు నియోజకవర్గంలో జరిగిన ఓటింగ్ సరళిపైన, అలాగే ఓటమికి గల కారణాలను నాగార్జునరెడ్డి జగన్‌కు వివరించారు. అనంతరం జగన్ మాట్లాడుతూ భవిష్యత్తులో పార్టీకి మంచి రోజులు రానున్నాయని ఏ మాత్రం అధైర్యపడవద్దని ధైర్యం చెప్పారు. నిరంతరం ప్రజల మధ్యనే ఉంటూ, వారి సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారం కోసం కృషి చేయాలని నాగార్జునకు సూచించారు.

ఈ సందర్భంగా కేపీ నాగార్జునరెడ్డి వెంట ఆయన సోదరుడు కేపీ కృష్ణమోహన్‌రెడ్డి , తదితరులు ఉన్నారు.

ఎన్డీఏ విజయానికి బీసీలపాత్ర కీలకం

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : బీసీలు పూర్తిస్థాయిలో మద్దతు ఇవ్వడంతో ఎన్డీఏ కూటమి ఊహించని ఘన విజయం సాధించిందని బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బాపట్ల రవికుమార్ పేర్కొన్నారు.జిల్లా కేంద్రం కోర్టు సమీపంలో న్యాయవాది అంగలకూదురు నటరాజన్ కార్యాలయంలో శుక్రవారం విలేకరుల సమావేశం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు ఆదేశాల మేరకు బీసీ సంక్షేమ సంఘం బాపట్ల జిల్లా కమిటీ బాపట్ల,వేమూరు,రేపల్లె,చీరాల,పర్చూరు,అద్దంకి అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థులకు,పార్లమెంటు అభ్యర్థికి పూర్తిస్థాయిలో మద్దతు ఇవ్వడం జరిగిందన్నారు.గ్రామస్థాయి వరకు తమ సంఘం పనిచేయడంతో జిల్లాలోని ప్రతి ఒక్కరు భారీ మెజార్టీ రావటానికి నిదర్శనం అన్నారు.నాలుగుసార్లు బాపట్ల అసెంబ్లీ నియోజకవర్గం అపజయం పాలైన ఈసారి సాధించటం నరేంద్ర వర్మ కృషికి బీసీల మద్దతు తోడైందన్నారు.బీసీల మద్దతుతో అధికారం చేజిక్కించుకున్న ఎన్డీఏ కూటమి బీసీ అభ్యర్థులకు ఎక్కువ శాతం మంత్రి పదవులు కేటాయించాలని కోరారు. కార్పొరేషన్లు, నామినేటేడ్ పదవుల్లో తమ సంఘ సభ్యులకు సముచిత స్థానం కల్పిస్తామన్న ఎమ్మెల్యే అభ్యర్థులు ఇచ్చిన మాట నిలుపుకుంటారనే విశ్వాసం తెలిపారు.ఈ సందర్భంగా తమ సంఘ పిలుపును బీసీలు పటిష్టంగా తీసుకుని ఏకతాటి మీద పనిచేయటం శుభ పరిణామం అని కొనియాడారు.బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మను బీసీ సంక్షేమ సంఘం నేతలు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.బీసీలు అండగా ఉండి గెలిపించిన తీరు ఎప్పటికీ మర్చిపోలేని వర్మ సంతోషం వ్యక్తం చేశారు. బీసీల సమస్యల పరిష్కారంపై చిత్తశుద్ధితో వ్యవహరిస్తానని ఆయన హామీ ఇచ్చారు.

– సమాజసశ్రేయస్సుపై ముందు చూపుతో కథనాలను రాసి ప్రభుత్వాన్ని

సరైన దారిలో నడిపించేలా సూచనలు చేయడం రామోజీరావుకు సరి ఎవరు రారని బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బాపట్ల రవికుమార్ పేర్కొన్నారు. ప్రతి వర్గాన్ని ప్రేమించే విధముగా సమస్య పరిష్కారం దిశగా సమాచారాన్ని తన ఈనాడులో పత్రికలో ఖచ్చితమైన భాషను ప్రచురిఃచారని ఆయన కొనియాడారు.క్రమశిక్షణ కలిగిన రామోజీరావు జీవితం ప్రతి ఒక్కరికి మార్గదర్శమన్నారు.స్వచ్ఛభారత్‌పై విశేషమైన కసరత్తు చేస్తూ ఇంకుడు గుంటలు,సేద్యపు గుంటలను తవ్వించి ఉప్పునీటి సాంద్రత తగ్గిలా పని చేయించిన సమర్థమైన వ్యూహకర్త రామోజీరావు అన్నారు.ఆయన లేని లోటు భావితర పత్రిక సామ్రాజ్యానికి పెద్ద వెలితిగా నిలుస్తుంది. ఆయన మృతిపై తాను, తన సంఘ నేతలు సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్య దర్శులు ఎన్.ఎస్.పి రాజు, మారం రవికుమార్,జిల్లా న్యాయ సలహాదారుడు అగలకుదురు నటరాజన్,పట్టణ యువజన అధ్యక్షుడు ఉప్పలదిన్నె గోపీనాథ్ తదితరులు పాల్గొన్నారు.